www.nagaranijam.com PRGI/RNI NO : APTEL/2013/54450

నగర నిజం

www.nagaranijam.com | అక్షర నిజం-నగర నిజం | తెలుగు దిన పత్రిక

సంపుటి : 14	సంచిక : 220	ఉమ్మడి రంగారెడ్డి	సంపాదకులు : ఏలె. పురుషోత్తం	30,శుక్రవారం,అక్టోబర్,2026	పేజీలు : 8+	₹ 3/-
Volume : 14	Issue : 220	Rangareddy	Editor : Aela.Purushotham	30,Friday,October,2026	Pages : 8+	Price : 3/-

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి జగదీష్

- ఖమ్మం 44వ డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి పట్టభద్రుల వివరాల సేకరణ

ఖమ్మం:(నగర నిజం బ్యూరో) అక్టోబర్ 29:ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ రెడ్డి విజయాన్ని లక్ష్యంగా చేసుకుని, పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమాన్ని ఖమ్మం నగరంలోని 44వ డివిజన్‌లో గురువారం ఉదయం 7 గంటల నుంచి నిర్వహించారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకుడు తుమ్మల యుగంధర్ అర్బన్ డీసీసీ అధ్యక్షుడు దీపక్ చౌదరి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి జగదీష్ చురుకుగా పాల్గొని ఇంటింటికీ వెళ్లి ఓటు నమోదు చేసుకోని పట్టభద్రులను కలిశారు. అర్హులైన పట్టభద్రుల వివరాలు, అవసరమైన పత్రాలను సేకరించి ఆన్‌లైన్‌లో ఓటు నమోదు చేసుకునేలా సహకరించారు.పట్టభద్రులందరూ తమ ఓటు హక్కునువినియోగించుకునేలా అవగాహన కల్పిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలనే లక్ష్యంతో నాయకులు కృషి చేశారు.ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాచర్ల తిరుమలరావు, మైనారిటీ నాయకుడు షేక్ హుసేన్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ నాయకులు క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నారు.

పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

- ఓటరు నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పిలుపు
- మోహన్ నగర్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం

ఎల్బీనగర్, అక్టోబర్ 29 : హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియలో అర్హులైన పట్టభద్రులందరూ తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. కొత్తపేట డివిజన్ పరిధిలోని మోహన్ నగర్‌లో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో కీలకమని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన వారందరికీ ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. పట్టభద్రులు తమ పేర్ల నమోదు కోసం ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు లింగాల రాహుల్ గౌడ్, జహీర్ ఖాన్, పాండు గౌడ్, రూప్ సింగ్, అనురాధ, పద్మ, విజయలక్ష్మి, రాజు, లింగేశ్వర్, శశి, భాస్కర్, శీను తదితరులు పాల్గొన్నారు.

ఎల్నినో ప్రభావం దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటలు వేయాలి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- ఖమ్మం రూరల్ మండలం చింతపల్లిలో రైతు అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం:(నగర నిజం బ్యూరో)అక్టోబర్- 29..ఎల్నినో ప్రభావం వలన వర్షభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా రైతులు అధిక నీరు అవసరమయ్యే వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు. ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి గ్రామంలో నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూగర్భ జలాలు తగ్గడం వచ్చే ఏడాది ఆగస్టు వరకు వర్షాలు తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున కూరగాయలు చిరుధాన్యాలు వంటి తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని తెలిపారు. వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుని తేమతో పండే పంటలను ఎంచుకోవాలని అన్నారు. పశువుల దాణా సమస్య తలెత్తకుండా ఉచిత పశుగ్రాస విత్తనాల కిట్లను అందిస్తున్నామని అన్నారు. వర్షభావం దృష్ట్యా ఉపాధి హామీ పథకం ద్వారా రోజుకు రూ. 308 ల కూలీతో ఎక్కువ పనిదినాలు కల్పిస్తున్నామని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్నిఉపయోగించుకోవాలని తెలిపారు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను రైతులను వేధిస్తున్న కోతుల బెడదపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, తగిన నివారణ చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు ప్రాంతీయంగా వలస వస్తున్న నైజీరియా కొంగలు సంరక్షణ కోసం అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను చేస్తామన్నారు. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికీ మొదటి రెండో విడతలు మంజూరయ్యాయని మూడో నాలుగో ఐదో విడతలు మంజూరు అవుతాయని, ప్రతి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.రాబోయే గ్రాడ్యుయేట్ ఎంబిసి ఎన్నికల దృష్ట్యా, అక్టోబర్ 31, 2023 నాటికి డిగ్రీ పూర్తి చేసిన యువతీ యువకులు ఫారమ్-18 ద్వారా వెంటనే ఓటరుగా నమోదు చేసుకోవాలనితెలిపారు. ఓటరుగా నమోదు కు నవంబర్ 6 వరకు మాత్రమే గడువు ఉందని తెలిపారు ఓటరు లిస్టులో నమోదు చేసుకున్న గ్రాడ్యుయేట్ ఎన్నికలకు దరఖాస్తు తప్పనిసరి అని తెలిపారు సంబంధిత తహసీల్దార్ కార్యాలయం బూత్ స్థాయి అధికారిని సంప్రదించాలని ఆన్లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ అన్నారు

కార్యక్రమంలో రైతులడిగిన ప్రశ్నలకు కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు వ్యవసాయ, ఉద్యానవన ఇర్రిగేషన్ శాఖల అధికారులు రైతులకు ఎల్నినో ప్రభావం గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్ ఇర్రిగేషన్ డిఈ రాజేష్ ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ వినయేందర్ రెడ్డి ఎంపీడీవో రవికుమార్ వ్యవసాయ అధికారి సురేష్ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సూర్యసాయినగర్ కాలనీ కమాన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 29 (నగరనిజం) : తుర్కయంజాల్ డివిజన్ పరిధిలోని శ్రీ సూర్యసాయినగర్ కాలనీకి సంబంధించిన కమాన్ నిర్మాణ పనులను గురువారం టీపీసీసీ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ తమ సొంత ఖర్చులతో ప్రారంభించారు. అభివృద్ధిలో భాగంగా కాలనీ సభ్యులు అడిగిన వెంటనే కమాన్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంగమ్మ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పట్ల మరియు కాలనీల అభివృద్ధి కొరకై సహకరించడానికి ఎల్లప్పుడూ ముందుంటానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ సభ్యులు మంగమ్మ శివకుమార్ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు గుడ్ల అర్జున్, కాలనీ ప్రెసిడెంట్ వెంకటేశం, సుధీర్, శ్రవణ్, శ్రీధర్ రెడ్డి, రణవీర్, శివ, సాయి, సంగమేశ్, కిరణ్, సతీష్ రెడ్డి, తరుణ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్మారక దినోత్సవం సందర్బంగా రక్తదానం

హైద్రాబాద్ అక్టోబర్ 29:పోలీస్ స్మారక దినోత్సవాన్ని పురస్కరించుకునిఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, ఉస్మానియా విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపీ అవినాష్ కుమార్, ఏసీపీ శ్రీనివాస్, చిల్కలగూడ పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.జగన్ రెడ్డి,సికింద్రాబాద్ జోన్ ట్రాఫిక్ సిబ్బంది మరియు స్థానిక పౌరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఛలో ఢిల్లీ జయప్రదం చేయండి

- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్
- సీఐటీయూ నూతన జిల్లా కార్యదర్శిగా డి.జగదీష్

హైదరాబాద్, అక్టోబర్ 29 (నగరనిజం) : సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం గురువారం సిఐటియు రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లలను రద్దు చేయాలని ,కార్మికులకు ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, కనీస వేతనం 42 వేల రూపాయలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ కొంత మంది కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తుందని తీవ్రంగా మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ డిసెంబర్ ఒకటి రెండు మూడు తేదీల్లో జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు.

• సీఐటీయూ నూతన జిల్లా కార్యదర్శిగా డి.జగదీష్

సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశంలో ఇప్పటివరకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులుగా ఉన్న డి.జగదీష్ ను నూతన జిల్లా కార్యదర్శిగా కోఆప్షన్ చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్, రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.కవిత, జిల్లా అధ్యక్షుడు జే.రుద్రకుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు డి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ తరలింపు కోసం మహా ర్యాలీ

- కీసర నుంచి రాంపల్లి ఎక్స్‌రోడ్ వరకు ర్యాలీ.. శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్
- ర్యాలీలో పాల్గొన్న నాగోల్ మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్

ఎల్బీనగర్, అక్టోబర్ 29 నగర నిజం: జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను తరలించాలని డిమాండ్ చేస్తూ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన మహా ర్యాలీలో నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పాల్గొన్నారు. కీసర నుంచి రాంపల్లి ఎక్స్‌రోడ్ వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. డంపింగ్ యార్డ్ కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దుర్వాసన, పర్యావరణ కాలుష్యంతో ప్రజారోగ్యం దెబ్బతింటోందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి, డంపింగ్ యార్డ్‌ను తరలించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతల అరుణ సురేందర్ యాదవ్‌తో పాటు బీజేపీ నాయకులు సిద్ధాల ఐలయ్య, పంగ శ్యామ్ కుమార్, బద్దం బాలకృష్ణ గౌడ్, కాలం శెట్టి లయ, నూకల పద్మారెడ్డి, చంద్రశేఖర్ నరేష్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షుడు కన్నా యాదవ్, చంద్రశేఖర్ రావుల శ్రీనివాస్, రాఘవాచారి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి

- శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్
- పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాన్ని పురస్కరించుకొని శంషాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో బేగం ఇండియా గార్డెన్ లో పోలీసుల రక్తదానం
- స్వయంగా రక్తదానం చేసిన శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్,ఏసీపీ శ్రీకాంత్ గౌడ్, సీఐ సంజీవ్ కుమార్, తదితర ఎస్ఐలు
- పోలీసు అమరవీరుల త్యాగాలు స్మరించుకోవాలని డీసీపీ రాజేష్ పిలుపు

రాజేంద్రనగర్, అక్టోబర్ 29 (నగరనిజం ప్రతినిధి): సమాజంలోని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ పిలుపునిచ్చారు. సకాలంలో రక్తం అందక ఎందరో తల సేమియా బాధిత జిల్లాలతో పాటు రోడ్డు ప్రమాదాల్లో గాయపడుతున్న వారు ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నాడు గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని బేగమ్స్ ఇండియా గార్డెన్ వేదికగా శంషాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ ముఖ్యఅతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడమే కాకుండా స్వయంగా రక్తదానం చేశారు. డీసీపీ రాజేష్ తో పాటు శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్ కుమార్, తదితర సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది సహ పలువురు స్థానిక యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన డీసీపీ రాజేష్..... విధి నిర్వహణలో విలువైన ప్రాణాలు పోగొట్టుకున్న పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సూచించారు. పోలీసు అమరవీరుల త్యాగాలు ఎంతో విలువైనవని ఆయన పేర్కొన్నారు. విధి నిర్వహణలో కుటుంబాలకు దూరంగా ఉంటూ సంఘవిద్రోహ శక్తుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు అంజలి ఘటిస్తున్నట్లు డీసీపీ రాజేష్ ప్రకటించారు. ఈ మేరకు వారి కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మరోవైపు ఎందరో తల సేమియా బాధిత చిన్నారులతో పాటు ప్రతిరోజు రోడ్డు ప్రమాదాల్లో గాయపడుతున్న ఎందరో అమాయకులు సకాలంలో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సమాజంలోని ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని డీసీపీ రాజేష్ పిలుపునిచ్చారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరినీ డీసీపీ రాజేష్ అభినందించారు.

సూచి సంఖ్యల ప్రాధాన్యతపై విస్తృత ఉపన్యాసం

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 29 (నగరనిజం) : ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర విభాగము ఆధ్వర్యంలో సూచి సంఖ్యల ప్రాధాన్యత అనే అంశంపై గురువారం విస్తృత ఉపన్యాసం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాధిక అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన నిజం కళాశాల హైదరాబాద్ అర్థశాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ కే.వెంకటయ్య సూచి సంఖ్యల ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సూచి సంఖ్యలు అనేవి కాలానుగుణంగా వస్తువులు, సేవల ధరలు, ఉత్పత్తి, జీవన వ్యయం వంటి అంశాలలో జరిగే మార్పులను కొలిచే గణాంక సాధనాలని, వీటిని ఉపయోగించి వస్తువులు, సేవల ధరలు ఎంత పెరిగాయో లేదా తగ్గాయో తెలుసుకోవచ్చని, దేశంలో ద్రవ్యోల్బణ స్థాయిని అంచనా వేయడానికి ఉపయోగపడతాయని అన్నారు. ప్రజల జీవన వ్యయంలో వచ్చిన మార్పులను తెలుసుకోవచ్చని, అదేవిధంగా వేతనాల నిర్ణయం, ఉద్యోగుల కరువు భత్యం (డీఏ), వేతనాల సవరణకు సహాయపడతాయని, ప్రభుత్వ విధానాల రూపకల్పన, ఆర్థిక పరిస్థితుల విశ్లేషణ, వ్యాపార నిర్ణయాలు: ధరలు, డిమాండ్, మార్కెట్ పరిస్థితులపై నిర్ణయాలు తీసుకోవడానికి వ్యాపారులకు సహాయపడతాయని, వివిధ సంవత్సరాలలో ధరలు, ఉత్పత్తి, జీవన వ్యయాలను పోల్చవచ్చని అన్నారు. సదస్సులో అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎస్.రమేష్ ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగాధిపతి జీ.రవికుమార్, అధ్యాపకులు డాక్టర్ నీలిమ, డిఎస్ఎస్ ఆర్ కృష్ణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

తొండుపల్లి వద్ద బెంగళూరు హైవే పై పల్టీ కొట్టిన భారీ కంటైనర్

- డ్రైవర్, క్లీనర్ కు తీవ్ర గాయాలు, ఆసుపత్రికి తరలింపు
- నేషనల్ హైవేపై తప్పిన పెను ప్రమాదం
- ప్రమాదం నేపథ్యంలో హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్

రాజేంద్రనగర్, అక్టోబర్ 29 (నగరనిజం ప్రతినిధి): హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై శంషాబాద్ సమీపంలోని తొండుపల్లి వద్ద ఓ భారీ కంటైనర్ అదుపుతప్పి పల్టీ కొట్టింది. అదుపుతప్పి డివైడర్ పైకి దూసుకెళ్లిన కంటైనర్ రోడ్డు మధ్యలో పల్టీ కొట్టడంతో పెను ప్రమాదం తప్పింది. మరోవైపు ప్రమాదం నేపథ్యంలో హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై కొద్దిసేపు భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది.గురువారం నాడు జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. షాద్నగర్ నుండి శ్రీశైలం వైపు వెళ్తున్న భారీ కంటైనర్ (టీన్ 04,ఏ జెడ్ 654) తొండుపల్లి ఓ ఆర్ ఆర్ టోల్గేట్ జంక్షన్ వద్దకు రాగానే అదుపుతప్పి డివైడర్ పైకి దూసుకెళ్లి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ క్లీనర్ కు గాయాలైనట్లు తెలుస్తోంది. కంటైనర్ డివైడర్ పైకి దూసుకెళ్లి రోడ్డు మధ్యలో పల్టీ కొట్టడంతో హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మరోవైపు కంటైనర్ డివైడర్ పైన పల్టీ కొట్టడం, ఎదురుగా వెళ్తున్న ఇతర వాహనాలను ఢీకొట్టకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలాన్ని సందర్శించిన శంషాబాద్ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు.... ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. మితిమీరిన వేగం వల్లనే ఈ ప్రమాదం జరిగినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పట్టభద్రులారా ఓటు నమోదు చేసుకోండి-గులాబీ నేత కొలను ప్రదీప్ రెడ్డి

- అర్హులైన పట్టభద్రులంతా తప్పనిసరిగా తమ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ప్రదీప్ రెడ్డి సూచన

రాజేంద్రనగర్, అక్టోబర్ 29 (నగరనిజం ప్రతినిధి): గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని అర్హులైన పట్టభద్రులంతా తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్ 118 డివిజన్ అధ్యక్షుడు కొలను ప్రదీప్ రెడ్డి పిలుపునిచ్చారు. చట్టసభల్లో హైదరాబాద్, మహబూబ్నగర్ రంగారెడ్డి జిల్లాల నుండి ప్రజల తరఫున పట్టభద్రుల ఎమ్మెల్సీ గా గొంతు వినిపించడానికి మంచి నాయకుడిని ఎన్నుకోవాలని ఆయన సూచించారు. త్వరలో జరగనున్న హైదరాబాద్, మహబూబ్నగర్, రంగారెడ్డి జిల్లాల ఉమ్మడి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో నవంబర్ 6వ తేదీ లోపు అర్హులైన పట్టభద్రులంతా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ప్రదీప్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పట్టభద్రుల స్థానానికి ఎమ్మెల్సీగా మంచి వ్యక్తిని ఎన్నుకొని చట్టసభకు పంపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని అర్హులైన పట్టభద్రుల ంతా తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఓటు హక్కు విషయంలో పట్టభద్రులు నిర్లక్ష్యం వహించరాదని ప్రదీప్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వా మ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధం లాంటిదని, అలాంటి హక్కును కోల్పో రాదని ఆయన పదేపదే విజ్ఞప్తి చేశారు.

మాల్ బస్టాండ్‌ను వెంటనే పునరుద్ధరించాలి

- విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యం వీడాలి
- డీబీఎస్ఏ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జోగు శంకర్

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 29 (నగరనిజం) : రంగారెడ్డి జిల్లా పరిధిలోని మాల్ బస్టాండ్‌ను వెంటనే పునరుద్ధరించి విద్యార్థులు, ఉద్యోగులు, ప్రయాణికుల సమస్యలను పరిష్కరించాలని డీబీఎస్ఏ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జోగు శంకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఓఎస్ ఆఫీసర్స్ సూపరిండెంట్ సుభాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బస్టాండ్ సౌకర్యం లేక విద్యార్థులు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బస్సుల కోసం రోడ్లపై నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన బస్టాండ్ నిరుపయోగంగా మారి ప్రైవేటు వ్యక్తుల పార్కింగ్‌కు ఉపయోగపడుతుండటం బాధాకరమన్నారు. విద్యార్థుల కష్టాలు ఆర్టీసీ అధికారులకు కనిపించడం లేదా? ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు మౌనం వీడాలని ఆయన ప్రశ్నించారు. వెంటనే స్పందించి మాల్ బస్టాండ్‌ను పునరుద్ధరించాలని, ప్రైవేటు పార్కింగ్‌ను తొలగించి విద్యార్థులు, ప్రయాణికులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే, విద్యార్థులు మరియు ప్రజల పక్షాన డీబీఎస్ఏ ఉద్యమిస్తుందని జోగు శంకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొట్టు నరేందర్, సుగూరి మధుసూదన్, పాల్గొన్నారు.

గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసిన జిల్లా టీఎన్ జీఓ కార్యవర్గం

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 29 (నగరనిజం) : తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను టీఎన్జీఓ రంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గం గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛాలన్ని అందజేశారు. కొన్నేళ్లుగా తమ సమస్యలను పరిష్కరించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన స్పీకర్ టీఎన్ జీఓ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో టీఎన్ జీఓ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఊటు యశ్వంత్, ఉపాధ్యక్షులు రంగయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ మాధవ్ గౌడ్, ట్రెజరర్ ఆనంద్ సింగ్, రంగారెడ్డి జిల్లా అర్బన్ ప్రెసిడెంట్ – ట్రెజరర్ గోపాల్ నాయక్ –శ్రీపతి, షాద్ నగర్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, శ్రీహరి, శ్రీలత, రాజేంద్రనగర్ యూనిట్ అధ్యక్షులు – ట్రెజరర్ దార రాములు – అన్నపూర్ణ, ఆమనగల్ యూనిట్ అధ్యక్షులు శేఖర్, హయత్ నగర్ సెక్రటరీ నగేష్, ఇబ్రహీం పట్నం సెక్రటరీ మోహన్ రావు, పాల్గొన్నారు.

రక్తదానం చేసిన శంషాబాద్ ట్రాఫిక్ పోలీసులను అభినందించిన జాయింట్ సీపీ జోయల్ డేవిస్

- హైదరాబాద్ పేట్ల బుర్జ్ సిటీ ట్రైనింగ్ కళాశాలలో పోలీసుల రక్తదాన శిబిరం
- రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్
- శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం సహా రక్తదానం చేసిన 35 మంది ట్రాఫిక్ పోలీసులు

రాజేంద్రనగర్, అక్టోబర్ 29 (నగరనిజం ప్రతినిధి): పోలీసు అమరవీరుల సంస్కరణ వారోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదానం చేసిన శంషాబాద్ ట్రాఫిక్ పోలీసులను హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ అభినందించారు. ఈ మేరకు రక్తదానం చేసిన ట్రాఫిక్ పోలీసులను అభినందిస్తూ వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. పోలీసు అమరవీరుల సంస్కరణ వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం నాడు హైదరాబాద్ లోని పేట్ల బురుజు వద్ద గల సిటీ పోలీస్ ట్రైనింగ్ కళాశాల లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ మేరకు హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ ముఖ్యఅతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ మేరకు శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం, సీఐ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో 35 మంది ట్రాఫిక్ పోలీసులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్.... రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన ట్రాఫిక్ పోలీసులను అభినందించారు. సామాజిక బాధ్యతగా భావించి పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవం సందర్భంగా రక్తదానం చేసిన పోలీసులు అభినందనీయులు అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరు మానవతా దృక్పథంతో ఆలోచించి రక్తదానం చేయడానికి ముందుకు రావాలని జాయింట్ సీపీ జోయల్ డేవిస్ పిలుపునిచ్చారు. రక్తదానం చేయడం వల్ల ఎందరో ప్రాణాలు నిలబెట్టిన వారు అవుతారని ఆయన అభిప్రాయపడ్డారు. చాలామంది ప్రతిరోజూ రోడ్డు ప్రమాదాల బారిన పడి సకాలంలో రక్తం దొరక్క ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటివారికి సమాజంలోని ప్రతి ఒక్కరూ చేసే రక్తదానం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం, సీఐ ప్రమోద్ కుమార్ సహా 35 మంది ట్రాఫిక్ సిబ్బందిని జాయింట్ సీపీ జోయల్ డేవిస్ అభినందించారు. ఈ మేరకు హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్, ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే, అడిషనల్ డిసిపి రాములు చేతుల మీదుగా వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

నగరనిజం

శుక్రవారం, అక్టోబర్ 30, 2026

శంషాబాద్ సర్కిల్‌లో యదేచ్ఛగా నీటి చౌర్యం

- కుళాయిలకు మోటార్లు బిగించి నీటి చౌర్యానికి పాల్పడుతున్న అక్రమార్కులు
- శంషాబాద్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నీటి చౌర్యం పై అధికారుల దాడులు
- పలు ఇళ్లల్లో కుళాయిలకు అక్రమంగా బిగించిన మోటార్లను సీజ్ చేసిన అధికారులు
- ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో నీటి చౌర్యం పై దృష్టి సారించిన అధికారులు

రాజేంద్రనగర్, అక్టోబర్ 29 (నగరనిజం ప్రతినిధి): గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ సర్కిల్ లో నీటి చౌర్యానికి పాల్పడుతున్న అక్రమార్కుల సంఖ్య రెట్టింపు అవుతోంది. నిబంధనలకు విరుద్ధంగా కుళాయిలకు మోటార్లు బిగించి నీటి చౌర్యానికి పాల్పడుతున్నారు. శంషాబాద్ సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో అధికారులు నిర్వహించిన దాడుల్లో నీటి చౌర్యం వ్యవహారం బట్టబయలు అయింది. ఈ మేరకు పలు ఇళ్లల్లో దాడులు నిర్వహించిన జలమండలి అధికారులు.... దాదాపు 13 మోటార్లను గుర్తించి వాటిని సీజ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుతో ఇక్కడ అద్దె గదులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. దీంతో ఆకాశమే హద్దు అన్నట్లుగా శంషాబాద్ సర్కిల్ పరిధిలో పుట్టగొడుగుల్లా బహుళ అంతస్తు భవనాలు వెలుస్తున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండానే 6,7 అంతస్తుల భవనాలను యదేచ్ఛగా నిర్మిస్తున్నారు. దీంతో శంషాబాద్ సర్కిల్ పరిధి లోని శంషాబాద్, మధురానగర్, ఆర్ బి నగర్, కొత్వాల్ గూడ, రాళ్లగూడ, తొండుపల్లి ప్రాంతాల్లో జనాభా సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. దీనికి అనుగుణంగా నీటి అవసరాలు అధికం కావడంతో చాలామంది అడ్డదారులు తొక్కుతున్నట్లుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా కుళాయిలకు మోటార్లు బిగించి అక్రమంగా నీటి చౌర్యానికి పాల్పడుతున్నట్లుగా పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల అజమాయిషీ లేకపోవడంతో చాలామంది ఇష్టానుసారంగా కుళాయిలకు మోటార్లు బిగించి నీటి చౌర్యానికి పాల్పడుతున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో నీటి కష్టాలు ప్రజలను వెంటాడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజల నీటి కష్టాలపై దృష్టి సారించిన అధికారులు.... శంషాబాద్ సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. నీటి చౌర్యానికి సంబంధించి వస్తున్న ఆరోపణల నేపథ్యంలో రంగంలోకి దిగిన జలమండలి విజిలెన్స్ అధికారుల బృందం.... శంషాబాద్ సర్కిల్ పరిధిలోని ఆర్ బి నగర్, కొత్వాల్ గూడ ప్రాంతాల్లో విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ మేరకు మోటార్లను బిగించి నీటి చౌర్యానికి పాల్పడుతున్న పలువురిని గుర్తించిన అధికారులు.... వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు 13 మోటార్లను గుర్తించి వాటిని సీజ్ చేశారు.

మధురానగర్ లో తనిఖీలు నిర్వహించాలి

నీటి చౌర్యానికి సంబంధించి ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో శంషాబాద్ సర్కిల్ పరిధిలోని మధురానగర్ కాలనీలో కూడా అధికారులు తనిఖీలు నిర్వహించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. మధురానగర్ కాలనీలో ఎలాంటి అనుమతులు లేకుండా భారీ బహుళ అంతస్తు భవనాలను నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో మధురానగర్ కాలనీలో సైతం పలువురు కుళాయిలకు మోటార్లు బిగించి నీటి చౌర్యానికి పాల్పడుతున్నట్లుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో జలమండలి అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి మధురానగర్ కాలనీలో నీటి చౌర్యం పై దృష్టి సారించి తనిఖీలు నిర్వహించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలి

- రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు చిగురింత పారిజాత నర్సింహ్మారెడ్డి.

మహేశ్వరం అక్టోబరు 29, (నగరనిజం), :ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సమన్వయంతో కలిసి పని చెయ్యాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చిగురింత పారిజాత నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా శేర్ లింగంపల్లి నియోజకవర్గంలో రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కార్యక్రమం పై ఆమె ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారై మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన ప్రతి ఒక్కరితో ఫారం నమోదు చేయించేలా నియోజకవర్గంలో విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆమె పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి విజయం సాధించేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ బాధ్యతలు తీసుకొని ఓటు నమోదు నుండి ఎన్నికలు జరిగే వరకు ఇన్చార్జిగా వ్యవహరించాలన్నారు. కష్టపడితేనే గెలుపు సాధ్యమవుతుందని ఆమె పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

అర్హులైన పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలి

- బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్తా

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 29 (నగర నిజం) : అర్హులైన పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్తా తెలిపారు. ఇబ్రహీంపట్నం మాజీ శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువనాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంచాల మండలం అంబోత్తండ గ్రామంలో ఉమ్మడి రంగారెడ్డి మహబూబ్నగర్ హైదరాబాద్ పట్టభద్రుల ఎన్నికల్లో భాగంగా వచ్చేనెల ఆరో తారీకు లోపు పట్టభద్రుల ఓటు నమోదు చేపించే బాధ్యతను పార్టీ నాయకులందరూ తీసుకోని పార్టీ గెలుపు పని చేయాల్సిందిగా సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటలే పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లోయపల్లి మాజీ సర్పంచ్ నారి యాదయ్య, గ్రామ ఉపసర్పంచ్ అంబోత్ సుమన్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు సబావత్ రాజు, అంబోత్ గోపి, అంబోత్ కిషన్, అంబోత్ సిద్దు, అంబోత్ లక్పతి, అంబోత్ హాతీరామ్, జాటోత్ రాజ్ కుమార్, అంబోత్ రాజు, అంబోత్ మంగత, అంబోత్ పవన్, నేనావత్ చిన్న, తదితరులు పాల్గొన్నారు.

జైత్వారంలో వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ కొండల్ రెడ్డి

కందుకూరు,అక్టోబర్ 29 (నగర నిజం): కందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అసంక్రమిత వ్యాధుల (నాన్–కమ్యూనికబుల్ డిసీజెస్ – చీజణ) ఆరోగ్య శిబిరం జైత్వారం గ్రామంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని సర్పంచ్ బైరు కొండల్ రెడ్డి ప్రారంభించారు. వైద్యాధికారి హుమేరా సుల్తానా,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని మొత్తం 55 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీ,షుగర్,రొమ్ము క్యాన్సర్,నోటి క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వంటి అంశాలపై ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించారు. ఇందులో గ్రామ సర్పంచ్ బైరు కొండల్ రెడ్డి,ఉపసర్పంచ్ డి.నవీన్ కుమార్ వార్డు సభ్యులు ఓ.సత్యనారాయణ, కె.రాజశేఖర్,ఎస్.మమత మహేందర్, కె. మధు,ఎల్.నవీన్,రేవంత్, ఎస్.అంజయ్య, గ్రామ పెద్దలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆరోగ్య శిబిరం విజయవంతం చేశారు.

మాధవ నగర్ కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి

- రోడ్డు నంబర్లు 2, 8లో డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ మరమ్మతులు
- కాలనీ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్

చొరవతో సమస్యకు పరిష్కారం

ఎల్బీనగర్, అక్టోబర్ 29 (నగర నిజం): కర్మన్‌ఘాట్ డివిజన్ పరిధిలోని మాధవ నగర్ కాలనీ అభివృద్ధికి కాలనీ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ నిరంతరం కృషి చేస్తున్నారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తూ వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా మాధవ నగర్ కాలనీలోని రోడ్డు నంబర్లు 2, 8లో డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ అస్తవ్యస్తంగా మారడంతో పాటు ఎలుకలు డ్రైనేజీ పైపులను తొలిచేయడం వల్ల మురుగునీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడుతున్న సమస్యను గోపాల్ ముదిరాజ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ (హెచ్ఎండబ్ల్యు ఎస్ ఎస్ బి) మేనేజర్ భవ్య, లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి ముదిరాజ్, సూపర్‌వైజర్ శ్రీనివాస్ సహకారంతో మ్యాన్‌హోల్స్‌కు ప్లాస్టరింగ్ తో పాటు బెంచ్ వర్క్, మరమ్మతులు చేపట్టారు. కాలనీలో డ్రైనేజీ, సీసీ రోడ్లు, విద్యుత్ తదితర సమస్యల పరిష్కారానికి గోపాల్ ముదిరాజ్ నిరంతరం అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఆయన చొరవపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ సమస్య పరిష్కారానికి వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టిన హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ అధికారులకు మాధవ నగర్ కాలనీ తరఫున అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి అధికారులు ఇదే విధంగా సహకరించాలని కోరారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పేరుతో నకిలీ సంఘం పై చర్యలు తీసుకోండి

- రాష్ట్ర డీజీపీకితెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఫౌండర్ చైర్మన్ డా. చీమ శ్రీనివాస్ పిర్యాదు

హైదరాబాద్ అక్టోబర్ 29; తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ్యులం. గత 9 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం రాజ్యాంగబద్ధంగా పని చేస్తున్నాము. ఇట్టి విషయాన్ని గత మే నెలలో మీకు సమర్పించిన వినతి పత్రం. పమర్పించాలు. ఈ విషయంలో మీ దృష్టికి కొన్ని అత్యంత ముఖ్యమైన అంశాలు తీసుకువస్తున్నాము. 2026 జనవరిలో కొంతమంది వ్యక్తులు మా "తెలంగాణ ఉద్యమకారుల ఫోరం" పేరుతోనే మరో సంఘాన్ని రిజిస్టర్ చేసుకున్నారు. ఆ నకిలీ సంఘం పేరుతో "అసెంబ్లీ ముట్టడి, సెక్రటేరియట్ ముట్టడి, కలెక్టరేట్ ముట్టడి, సీఎం ఇల్లు ముట్టడి" అంటూ ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పిలుపునిస్తున్నారు. వారుపిలుపునిస్తున్నందువల్ల రాష్ట్ర వ్యాప్తంగా అసలైన మా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులను, నాయకురాండ్రను పోలీసులు అరెస్టులు చేస్తున్నారు. దీనివల్ల మా సంఘ ప్రతిష్ట దెబ్బతింటుంది. అంతేకాకుండా కరీంనగర్ కేంద్రంగా 'FIR కాపీలు ఇప్పిస్తామంటూ డబ్బులు వసూలు చేస్తున్నారు" అని దిశ పేపర్ లో కూడా వార్తలు వచ్చాయి. దీనిపై మే నెలలోనే మీకు లేఖ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందికావున తమరిని కోరుతున్నది ఏమనగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పేరుతో ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్న వారికి, మరియు FIRల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న వారికి మా అసలైన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (9yrs) కి ఎటువంటి సంబంధం లేదని మనవి చేస్తూ, వారిపై తక్షణమే విచారణ జరిపి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పట్టభద్రులంతా ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలి

- ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకం
- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరూరి ప్రసన్న కుమార్ శర్మ

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 29 (నగరనిజం) : అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటరు జాబితాలో పేర్లను నమోదు చేసుకోవాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరూరి ప్రసన్న కుమార్ శర్మ కోరారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియకు నవంబర్ 6 చివరి తేదీ కావడంతో అర్హులైన ప్రతి ఒక్కరూ గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రజల సమస్యలను చట్టసభల్లో ప్రస్తావించే నాయకులను ఎన్నుకోవడంలో పట్టభద్రుల ఓటు ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఉన్నత విద్యను అభ్యసించిన యువత, ఉద్యోగులు, ఇతర అర్హులైన పట్టభద్రులు ఓటరు నమోదుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. చివరి తేదీ వరకు వేచి చూడకుండా ముందుగానే దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, నమోదు విధానం, అవసరమైన పత్రాల వివరాలను అధికారిక ఎన్నికల సంఘం వెబ్సైట్ లేదా సంబంధిత ఎన్నికల అధికారుల ద్వారా తెలుసుకోవాలని తెలిపారు. అర్హులైన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి పట్టభద్రుడు ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవాలని ఆయన పట్టభద్రులకు సూచించారు.

బాచుపల్లి గ్రామం నుంచి బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

- సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన సుమారు 50 మంది నాయకులు, కార్యకర్తలు

కందుకూరు,అక్టోబర్ 29 (నగర నిజం): మండల పరిధిలోని బాచుపల్లి గ్రామానికి చెందిన సుమారు మంది నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో గురువారం టిఆర్ఎస్లో చేరారు. గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన దొడ్డ పావని కీర్తి కుమార్ రెడ్డి,వార్డు సభ్యులు ఎర్ర మానస శ్రీనివాస్,ఎర్ర ప్రమీల ప్రభుతో పాటు వివిధ పార్టీలకు చెందిన వారు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని,తన సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఇంతటి వైఫల్యాలను ఎదుర్కొంటున్న ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదని ఆమె విమర్శించారు. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లిందని అన్నారు. సాధారణంగా అధికార పార్టీలోకి ఇతర పార్టీల నాయకులు చేరుతుంటారని,కానీ తెలంగాణలో ఇందుకు భిన్నంగా ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలోకి రాష్ట్రవ్యాప్తంగా చేరికలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ పరిధిలోని మీర్‌ఖాన్‌పేట్, బేగరికంచ గ్రామ పంచాయతీల్లో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు విజయం సాధించడం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని అన్నారు. ఈ ఫలితాలు గ్రామీణ ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీకి ఉన్న ప్రజాదరణను ప్రతిబింబిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తుల ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి
- బోగస్ ధ్రువపత్రాలు సమర్పిస్తే క్రిమినల్ కేసులు
- ఓటరు నమోదు ప్రక్రియలో అక్రమాలకు తావు లేకుండా చూడాలి
- రాజేంద్రనగర్ ఆర్డీఓ, తహసీల్దార్లు, శంషాబాద్ మున్సిపల్ అధికారులకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఆదేశాలు

రంగారెడ్డి, అక్టోబర్ 29 (నగరనిజం) : ఎమ్మెల్సీ ఓటర్ నమోదు దరఖాస్తుల ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డితో కలిసి రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం, శంషాబాద్ మున్సిపల్ కార్యాలయాలను సందర్శించారు. మహబూబ్ నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా దరఖాస్తుదారులు సమర్పించిన ఫారం-18లు, డిగ్రీ సర్టిఫికెట్లు, ఇతర విద్యార్హత ధ్రువపత్రాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఓటరు నమోదు కోసం సమర్పించిన ప్రతి ఫారం-18లోని వివరాలను, జత చేసిన ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటి ప్రామాణికతను నిర్ధారించాలని సూచించారు. దరఖాస్తుదారుల విద్యార్హతలు, డిగ్రీ సర్టిఫికెట్లు, ఇతర సంబంధిత పత్రాలను నిశితంగా పరిశీలించాలని రాజేంద్రనగర్ ఆర్డీఓ, రాజేంద్రనగర్ మరియు శంషాబాద్ తహసీల్దార్లు, శంషాబాద్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌ను ఆదేశించారు. ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించాలని, సమర్పించిన ధ్రువపత్రాలు నిజమైనవా, సంబంధిత దరఖాస్తుదారులకు చెందినవా అనే విషయాలను నిర్ధారించాలని స్పష్టం చేశారు. దరఖాస్తుల్లో పొందుపరిచిన వివరాలు, విద్యార్హతలకు సంబంధించిన ధ్రువపత్రాల మధ్య ఏవైనా వ్యత్యాసాలు ఉన్నట్లయితే వాటిని గుర్తించి, అవసరమైన ధ్రువీకరణ చేపట్టాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎవరైనా దరఖాస్తుదారులు నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు, బోగస్ ధ్రువపత్రాలు లేదా ఇతర తప్పుడు పత్రాలను సమర్పించి ఓటరు నమోదుకు ప్రయత్నించినట్లు గుర్తిస్తే, అటువంటి వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా ధ్రువీకరించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో రాజేంద్ర నగర్ ఆర్డీఓ శ్రీధర్, తహసీల్దార్ రాములు, శంషాబాద్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు, శంషాబాద్ తహసీల్దార్

మాల్ లో అక్రమంగా నిల్వ ఉంచిన భారీ బాణసంచా స్వాధీనం

- యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 29 (నగరనిజం) : అనుమతులు లేకుండా, కనీస రక్షణ చర్యలు తీసుకోకుండా నివాస గృహంలో అక్రమంగా నిల్వ ఉంచిన భారీ బాణసంచా (ఫైర్ క్రాకర్స్) ని యాచారం పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మాల్ గ్రామ ప్రధాన రహదారిపై పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, మల్ మార్కెట్ విటినగర్ లోని ఒక ఇంట్లో ఎలాంటి భద్రతా ప్రమాణాలు పాటించకుండా భారీగా బాణసంచా నిల్వ ఉంచినట్లు నమ్మదగిన సమాచారం అందింది. దీనితో పోలీసులు వెంటనే స్పందించి సదరు గృహంపై ఆకస్మిక దాడి (రైడ్) నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచిన 60 షాట్స్, 30 షాట్స్, 1000 వాలా, హైడ్రోజన్ బాంబ్స్, ఫ్లవర్ పాట్స్ మరియు లూజ్ క్రాకర్స్ తో కూడిన సుమారు 70 కి పైగా బాణసంచా పెట్టెలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రమాదకర రీతిలో వీటిని నిల్వ ఉంచిన మల్ గ్రామానికి చెందిన కొమ్మంశెట్టి పురుషోత్తం (32) అనే వ్యాపారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రజా ప్రాణాలకు, ఆస్తులకు నష్టం వాటిల్లేలా నిర్లక్ష్యంగా బాణసంచా నిల్వ చేసినందుకు సదరు వ్యక్తిపై యాచారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. దీపావళి పండుగ వేళ నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా బాణసంచా నిల్వ చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

పెట్రోల్ కోసం వెళ్లి యువకుడు మృతి

మహేశ్వరం అక్టోబరు 29, (నగరనిజం), : మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోల్ కోసం వెళ్లిన ఓ యువకుడిని ఆర్టీసీ బస్సు రూపంలో కబళించింది. స్థానికుల వివరాలు ప్రకారం మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధి కేసీ తండా గ్రామానికి చెందిన కేతవత్ రాహుల్ (22) గురువారం ఉదయం ఏడు గంటల సమయంలో డబల్ బెడ్ రూమ్ తన వాటర్ ప్లాంట్ సమీపంలో తన తల్లిని దించి రాహుల్ మండల కేంద్రంలోని ఓ పెట్రోల్ బంక్ కు వెళ్లి పెట్రోల్ పోయించుకొని తిరిగి మళ్ళీ తన వాటర్ ప్లాంట్ దగ్గరికి వచ్చే క్రమంలో విప్రో కంపెనీ సమీపంలో ఆర్టీసీ బస్సుకు ఢీకొన్నాడు. దీంతో తలకు తీవ్ర గాయాలు అవడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. ముఖ్యంగా తలకు హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణాలు దక్కేటివని స్థానికులు అభిప్రాయపడ్డారు. సమాచారం తెలుసు కున్న కేసి తండా గ్రామస్తులు మనసంపల్లి మహేశ్వరం రహదారిపై ధర్నా నిర్వహించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులతో మాట్లాడి మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అర్హులైన పట్టభద్రులు ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవాలి

- కురుమిద్ద బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంది శేఖర్

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 29 (నగరనిజం) : హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులంతా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కురుమిద్ద బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంది శేఖర్ సూచించారు. గురువారం యాచారం మండలం కురుమిద్ద గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమన్నారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అరుణోదయ కాలనీ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి

- నూతన కార్యవర్గానికి మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శుభాకాంక్షలు
- కాలనీ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలి

ఎల్బీనగర్, అక్టోబర్ 29నగర నిజం: అరుణోదయ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు. కాలనీవాసులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు నూతన కార్యవర్గ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని కళ్లెం నవజీవన్ రెడ్డి సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ కాలనీ అధ్యక్షుడు గుమ్మి మధుసూదన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు జగన్ మోహన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, అశోక్ రావు, జంగారెడ్డి, పొల్లి రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, సత్యలక్ష్మి, బాలమణి, మణి, కళ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష డిమాండ్ అహేతుకం, ఆమోదయోగ్యం కాదు

- తెలంగాణ బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి ఎన్. వి. సుభాష్

హైదరాబాద్, అక్టోబర్ 29: నవంబర్ 1న జరిగే ర్యాలీ కోసం తమ కార్యకర్తలను న్యూఢిల్లీకి తరలించడానికి ప్రత్యేక రైళ్లు కావాలని డిమాండ్ చేస్తూ, సికింద్రాబాద్‌లోని దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయం రైల్ నిలయం వద్ద బుధవారం ధర్నా చేసిన కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాన్ని తెలంగాణ తెలంగాణ బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి ఎన్. వి. సుభాష్‌గురువారం తీవ్రంగా విమర్శించారు.ప్రత్యేక రైలు బుకింగ్‌లకు ముందస్తు ప్రణాళిక, నిర్దేశించిన లాంఛనాలను పాటించడం అవసరమని ఎత్తి చూపుతూ, రైల్వే విధానాలపై ప్రతిపక్షానికి ఉన్న అవగాహనను బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి మరియు మీడియా ఇన్‌చార్జ్ ఎన్. వి. సుభాష్ ప్రశ్నించారు. "ఆరు దశాబ్దాలుగా దేశాన్ని పాలించిన పార్టీ, ప్రత్యేక రైళ్ల బుకింగ్‌కు సంబంధించిన ప్రాథమిక విధానాల గురించి తమకు తెలియదని ఎలా చెప్పగలదు? అటువంటి అభ్యర్థనలను అవసరమైన ముందస్తు నోటీసు మరియు ఆమోదాలతో, ఐఆర్‌సిటిసి ఫుల్ టారిఫ్ రేట్ (ఎఫ్‌టిఆర్) సౌకర్యంతో సహా, నిర్దేశిత భారతీయ రైల్వే మార్గాల ద్వారానే పంపాలి," అని ఆయన అన్నారు.రాజకీయ వివాదాన్ని సృష్టించేందుకు కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు చేస్తున్న మరో ప్రయత్నమే ఈ నిరసన అని సుభాష్ ఆరోపించారు. ఈ అభ్యర్థనను తిరస్కరించాలని రైల్వేలను ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదేశించారని సూచిస్తూ, ఆయన వారిపై నిందలు మోపారు.పండుగ సీజన్‌లో జాతీయ రాజధానిలో పదేపదే జరుగుతున్న రాజకీయ ఆందోళనల ప్రభావం వ్యాపారులపై పడుతోందన్న వార్తలపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.నవరాత్రి, దసరా పండుగల సమయంలో వ్యాపార నష్టాలపై ఢిల్లీ వ్యాపారులు చేసిన విజ్ఞప్తులను ప్రస్తావిస్తూ, సామాన్య ప్రజలు, చిన్న వ్యాపారాలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను రాజకీయ పార్టీలు విస్మరించకూడదని ఆయన అన్నారు.దీపావళి సమీపిస్తుండటంతో, పండుగ రద్దీని నియంత్రించడానికి రైల్వే ఇప్పటికే ప్రత్యేక సర్వీసులను నడుపుతోందని, ఈ నేపథ్యంలో ప్రతిపక్షం ప్రత్యామ్నాయాలను అన్వేషించి ఉండవచ్చని, కార్యాచరణ సాధ్యత, రైల్వే ఆమోదానికి లోబడి అదనపు కోచ్‌లను అభ్యర్థించడం వంటి మార్గాలను అన్వేషించి ఉండవచ్చని సుభాష్ అన్నారు."ఎలాంటి పరిష్కారాలు చూపని రాజకీయ నాటకాలతో ప్రజలు విసిగిపోతున్నారు. పదేపదే ఎన్నికల్లో ఎదురుదెబ్బలు తగిలిన తర్వాత ఆత్మపరిశీలన చేసుకోకుండా, కాంగ్రెస్ నిరసనలు, నిందారోపణలకే పరిమితమవుతోంది," అని ఆయన అన్నారు. ఓటర్ల అసంతృప్తికి నిదర్శనంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ ఇటీవలి పనితీరును ఆయన ఉదహరించారు. పరిపాలనా నిర్ణయాలను రాజకీయం చేసి, పండుగల సమయంలో ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా, నిర్ధారిత విధానాలను అనుసరించాలని సుభాష్ ప్రతిపక్షాన్ని కోరారు.

రీ సర్వేపై ఎలాంటి అపోహలొద్దు

- కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ బ్యూరో : నగర నిజం : తేదీ 29-10-2026 మెదక్ జిల్లా రీ సర్వే పై గ్రామ ప్రజలకు ఎలాంటి అపోహలు వద్దని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ గ్రామ ప్రజలకు సూచించారు. టేక్మాల్ మండలంలోని ఎక్లాస్ పూర్ గ్రామంలో నిర్వహించిన భూభారతి భూముల రీ సర్వే గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. మీ గ్రామంలో నిర్వహించబోయే భూభారతి రి సర్వే గురించి ఎలాంటి అపోహలు వద్దన్నారు. రీ సర్వే వల్ల గ్రామంలోని భూములకు పటిష్టంగా హద్దులు నిర్ణయించబడుతుందన్నారు. గ్రామంలో ఉన్న 718 ఎకరాల్లో సర్వే నిర్వహించి ఎలాంటి భూ సమస్యలు ఉన్న 60 రోజుల ముందు నోటీసులు ఇచ్చి పరిష్కరిస్తామని గ్రామస్తులకు తెలిపారు. ముందుగా గ్రామ సరిహద్దులు , గ్రామకంఠం, ఫారెస్ట్, అసైన్డ్, చెరువు,కుంట భూముల అనంతరం పట్టా భూములను సర్వే నిర్వహించి భూ తగాధాలు లేకుండా తీర్చిదిద్దుతామన్నారు. రైతుల భూ సమస్యల పరిష్కారానికి రి సర్వే మంచి కార్యక్రమం అని తెలిపారు. స్థానిక ప్రజల సహకారంతో గ్రామంలో ఉన్న భూమిని రీసర్వే నిర్వహించి రైతులకు అండగా ఉంటామన్నారు.ఏ.డి సర్వే కిషన్ మాట్లాడుతూ.. గ్రామంలో వారం రోజుల్లో ఈ సర్వే ను ప్రారంభిస్తామని, ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలకాలన్నారు. ప్రతి భూకమతానికి పక్కాగా హద్దులు నిర్ధారించడానికి రీసర్వే అన్నారు.ఆర్ డి వో రమాదేవి మాట్లాడుతూ.. రీ సర్వే గురించి ఎలాంటి సమస్యలున్న అధికారులు పరిష్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్, తులసీరామ్ సర్పంచ్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జిల్లాలో జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను సమగ్రంగా, పకడ్బందీగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు.

మెదక్ బ్యూరో : నగర నిజం మెదక్ 29 అక్టోబర్ 2026 గురువారం ఐడీఓసీ కార్యాలయపు సమావేశపు హాలులో నిర్వహించిన జనాభా లెక్కల సేకరణ (సెన్సెస్) శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు, చార్జి అధికారులు ,మాస్టర్ ట్రైనర్లకు, జనాభా లెక్కల సేకరణపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో నిర్వహించిన హౌస్ లిస్టింగ్, ఫేజ్-1 ప్రక్రియ విజయవంతంగా చేశారని అదే స్ఫూర్తితో సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. రాబోయే జనాభా లెక్కల సేకరణ దేశానికి అత్యంత కీలకమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. జనగణన ద్వారా సేకరించే వివరాలు భవిష్యత్తు ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనకు ఎంతో ఉపయోగపడతాయని, ఈ ప్రక్రియను ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఈసారి జనాభా లెక్కల సేకరణలో డిజిటల్ విధానానికి ప్రాధాన్యత ఉంటుందని, మొబైల్ యాప్ ద్వారా వివరాలను నమోదు చేయనున్నట్లు తెలిపారు. స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) సదుపాయంతో పాటు కులాల వారీగా వివరాల సేకరణకు సంబంధించిన అంశాలపై సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. మాన్యువల్‌ను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని కలెక్టర్ స్పష్టంచేశారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సమయంలో ఎదురయ్యే సందేహాలను పరిష్కరించాలని ఏదేని పరిష్కారానికి అవకాశం లభించని పక్షంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఇంటి వివరాలను నిబంధనల ప్రకారం ఖచ్చితంగా నమోదు చేయాలని స్పష్టం చేశారు.నగణన చట్టం-1948 ప్రకారం సేకరించిన సమాచారాన్ని అత్యంత గోప్యంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. సేకరించిన వివరాలను అనధికార వ్యక్తులతో పంచుకోకూడదని, సమాచార గోప్యతకు సంబంధించిన నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.జిల్లాలో జనాభా లెక్కల సేకరణ విజయవంతంగా పూర్తయ్యేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Edited & Printed and Owner, Publisher Yela Purushotham, (Regd): H-No 11-21-890,Ntr Nagar, L.B nagar Saroor Nagar Mandal, Rangareddy-Dist, 500074, Printed Y.P.S Publications H-No 11-21-890, Ntr Nagar, L.B nagar, Saroor Nagar Mandal, Rangareddy-Dist, TELANGANA-500074, Editor Yela Purushotham.(H.O): Plot no:31, H-No 1-13, kuntloor road, Near Hayathanagar, Pedda amberpet,AbdullapurMettu Mandal, Rangareddy Dist-501505, TELANGANA-501505,RNI NO/ PRGI NO: APTEL/2013/54450. (PH NO:8247467562) Email: nagaranijam@gmail.com.Whatsapp no: 8247467562, WEBSITE: WWW.NAGARANIJAM.COM.

దివ్యాంగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

- సోషల్ జస్టిస్ పార్టీ ధర్నాలో వక్తల డిమాండ్
- ఎన్నికల హామీలు అమలు చేయాలి..
- డైరెక్టరేట్‌కు పూర్తిస్థాయి కమిషనర్‌ను నియమించాలి
- గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవుల్లో దివ్యాంగులకు అవకాశం కల్పించాలి

ఎల్బీనగర్, అక్టోబర్ 29 నగర నిజం: తెలంగాణ రాష్ట్రంలోని దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సోషల్ జస్టిస్ పార్టీ నాయకులు, పలువురు దివ్యాంగ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, దివ్యాంగుల హక్కులు, సంక్షేమానికి ప్రాధాన్యం కల్పించాలని కోరారు. బుధవారం మలక్‌పేటలోని దివ్యాంగుల సంక్షేమ డైరెక్టర్ కార్యాలయం ఎదుట సోషల్ జస్టిస్ పార్టీ దివ్యాంగ విభాగం అధ్యక్షుడు ఎం.ఎస్. యాదవ్, అధికార ప్రతినిధి సీహెచ్. వేణుగౌడ్, కార్యదర్శి ధనలక్ష్మి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్, మాజీ ఐఏఎస్ అధికారి టీ. చిరంజీవులు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం, అభివృద్ధిని విస్మరించడం బాధాకరమన్నారు. దివ్యాంగులు తమ హక్కులు సాధించే వరకు ఉద్యమాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవికి దివ్యాంగులకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌లో దివ్యాంగుల సంక్షేమానికి తగినన్ని నిధులు కేటాయించకపోవడం విచారకరమన్నారు. దివ్యాంగులు చేపట్టే ఉద్యమాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, వారి హక్కుల సాధన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడు చామకూర రాజు మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని డిమాండ్ చేశారు. దివ్యాంగుల సంక్షేమ డైరెక్టరేట్‌కు పూర్తిస్థాయి కమిషనర్‌ను నియమించాలని, ఎన్నికల హామీలను అమలు చేసి దివ్యాంగులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి కేవీ గౌడ్, ఉపాధ్యక్షుడు రాఘవేందర్ ముదిరాజ్, కార్యదర్శి ఏర్పుల బాలస్వామి, రేరా విభాగం అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం, ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు బానోతు శ్రీను నాయక్‌తో పాటు వివిధ దివ్యాంగ సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు అండగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

- ప్రత్యామ్నాయ ఉపాధి చూపిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలి
- టీకేఆర్ ఆర్చ్-కాలేజీ మార్గంలో తొలగించిన డబ్బాల పరిశీలన
- జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ వికాస్ మహాతో ఎమ్మెల్యే ఫోన్‌లో చర్చ

ఎల్బీనగర్, అక్టోబర్ 29 : అభివృద్ధి పనుల పేరుతో పేద చిరు వ్యాపారుల జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కోరారు. చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపించిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని టీకేఆర్ ఆర్చ్ నుంచి టీకేఆర్ కాలేజీ వరకు 100 అడుగుల రహదారి నిర్మాణ ప్రణాళికలో భాగంగా రహదారి పక్కన వ్యాపారాలు నిర్వహిస్తున్న చిరు వ్యాపారుల డబ్బాలను తొలగించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బుధవారం ఉదయం 6 గంటలకు సంఘటనా స్థలాన్ని సందర్శించి, బాధిత వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారులు తమ ఆవేదనను ఎమ్మెల్యేకు వివరించారు. రహదారికి అడ్డుగా ఉందని చెబుతున్న టీకేఆర్ ఆర్చ్‌ను తొలగించకుండా, నందనవనం ప్రాంతంలో చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేదల డబ్బాలను మాత్రమే తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తమ జీవనోపాధి దెబ్బతినడంతో కుటుంబ పోషణ కష్టంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ వికాస్ మహాతో ఫోన్‌లో మాట్లాడారు. చిరు వ్యాపారుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకొని కొన్ని రోజులపాటు కూల్చివేతలను నిలిపివేయాలని కోరారు. వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలాలు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తగిన ప్రణాళిక రూపొందించిన అనంతరమే తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారు. అభివృద్ధి పనులు చేపట్టడం ఎంత ముఖ్యమో, వాటిపై ఆధారపడి జీవిస్తున్న పేద కుటుంబాల ఉపాధిని కాపాడటం కూడా అంతే ముఖ్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రహదారి నిర్మాణ పనులతో చిరు వ్యాపారులు ఉపాధి కోల్పోకుండా, వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కల్పించి న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సత్యంచారి, మహిళా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, నాయకులు శ్రీనివాస్ నాయక్, కాప్ర నాయక్, గోపి మధు, నాగిరెడ్డి, బిక్షపతి, సాయి యాదవ్, మహేందర్, కృష్ణ, నరేష్, రెడ్డిమాల కృష్ణ, విష్ణు గౌడ్, అనిత, కింగ్ మధు తదితరులు పాల్గొన్నారు.

ఎల్నినో ప్రభావం దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ఖమ్మం రూరల్ మండలం చింతపల్లిలో రైతు అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం:(నగర నిజం బ్యూరో) అక్టోబర్- 29: ఎల్నినో ప్రభావం వలన వర్షభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా రైతులు అధిక నీరు అవసరమయ్యే వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు. ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి గ్రామంలో నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూగర్భ జలాలు తగ్గడం, వచ్చే ఏడాది ఆగస్టు వరకు వర్షాలు తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున కూరగాయలు, చిరుధాన్యాలు వంటి తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని తెలిపారు. వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుని తేమతో పండే పంటలను ఎంచుకోవాలని అన్నారు. పశువుల దాణా సమస్య తలెత్తకుండా ఉచిత పశుగ్రాస విత్తనాల కిట్లను అందిస్తున్నామని అన్నారు. వర్షభావం దృష్ట్యా ఉపాధి హామీ పథకం ద్వారా రోజుకు రూ. 308 ల కూలీతో ఎక్కువ పనిదినాలు కల్పిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్నిఉపయోగించుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను, రైతులను వేధిస్తున్న కోతుల బెడదపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, తగిన నివారణ చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు. ప్రాంతీయంగా వలస వస్తున్న నైజీరియా కొంగలు సంరక్షణ కోసం అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళి కను చేస్తామన్నారు.అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబా నికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికీ మొదటి రెండో విడతలు మంజూర య్యాయని మూడో నాలుగో ఐదో విడతలు మంజూరు అవుతాయని, ప్రతి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారురాబోయే గ్రాడ్యుయేట్ ఎంబిసి ఎన్నికల దృష్ట్యా, అక్టోబర్ 31 2023 నాటికి డిగ్రీ పూర్తి చేసిన యువతీ యువకులు ఫారమ్-18 ద్వారా వెంటనే ఓటరుగా నమోదు చేసుకోవాలనితెలిపారు. ఓటరుగా నమోదు కు నవంబర్ 6 వరకు మాత్రమే గడువు ఉందని తెలిపారు ఓటరు లిస్టులో నమోదు చేసుకున్న గ్రాడ్యుయేట్ ఎన్నికలకు దరఖాస్తు తప్పనిసరి అని తెలిపారు. సంబంధిత తహసీల్దార్ కార్యాలయం, బూత్ స్థాయి అధికారిని సంప్రదించాలని, ఆన్లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ అన్నారుకార్యక్రమంలో రైతులడిగిన ప్రశ్నలకు కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు వ్యవసాయ, ఉద్యానవన ఇరిగేషన్ శాఖల అధికారులు రైతులకు ఎల్నినో ప్రభావం గురించి అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్ ఇరిగేషన్ డిఈ రాజేష్ ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ వినయేందర్ రెడ్డి ఎంపీడీవో రవికుమార్ వ్యవసాయ అధికారి సురేష్ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య కళాశాల ఘటనపై కేసు నమోదు

- అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నాం మేడిపల్లి సీఐ జలంధర్ రెడ్డి

మేడిపల్లి : అక్టోబర్ 29 (నగర నిజం): బోడుప్పల్‌లోని శ్రీ చైతన్య కళాశాల హాస్టల్‌లో విద్యార్థులదాడి ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసినట్లు మేడిపల్లి సీఐ డి. జలంధర్ రెడ్డి తెలిపారు. గాయపడిన విద్యార్థి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, ఘటన జరిగిన ప్రదేశాన్ని సందర్శించి విచారణ చేపట్టినట్లు వెల్లడించారు.ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తూ అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు జరుపుతున్నామని సీఐ తెలిపారు. ఘటనకు బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ ఘటనపై మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 1521/26గా, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్లు 126(2), 115(2), 351(2)తో పాటు 3(5) కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

నివాస ప్రాంతంలో అక్రమంగా టపాసుల నిల్వ.. ఇద్దరు అరెస్ట్

- భద్రతా ప్రమాణాలు పాటించకుండా

సుమారు 100 కిలోల బాణసంచా నిల్వ

మేడిపల్లి : అక్టోబర్ 29 (నగర నిజం)నివాస ప్రాంతంలో ఎలాంటి భద్రతా చర్యలు పాటించకుండా భారీ మొత్తంలో టపాసులను అక్రమంగా నిల్వ ఉంచిన ఇద్దరు వ్యక్తులను మేడిపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి సుమారు 100 కిలోల బాణసంచాను స్వాధీనం చేసుకున్నారు.మేడిపల్లి పోలీస్ స్టేషన్‌కు అక్టోబర్ 29న ఉదయం 8 గంటల సమయంలో కాచవాని సింగారం, జయశంకర్ విగ్రహం సమీపంలోని నివాస ప్రాంతంలో భారీ మొత్తంలో టపాసులను భద్రతా ప్రమాణాలు పాటించకుండా నిల్వ ఉంచినట్లు సమాచారం అందింది. దీంతో పోలీసులు సిబ్బంది, పంచ సాక్షులతో కలిసి అక్కడ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 58 పెట్టెలు, ఇతర ప్యాకెట్లలో నిల్వ ఉంచిన సుమారు 100 కిలోల టపాసులను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనకు సంబంధించి కాచవాని సింగారం, జయశంకర్ విగ్రహం సమీపంలో నివాసం ఉండే ఏలగందుల స్వామి (31), ఉప్పల్‌లోని దేవేందర్ నగర్ కాలనీకి చెందిన జక్కుల శ్రీనివాస్ (36)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం పంచనామా నిర్వహించి, స్వాధీనం చేసుకున్న టపాసులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం మేడిపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నివాస ప్రాంతాల్లో అనుమతులు లేకుండా టపాసులను నిల్వ చేయడం, భద్రతా ప్రమాణాలు పాటించకుండా బాణసంచాను ఉంచడం ప్రమాదకరమని పోలీసులు హెచ్చరించారు. అగ్నిప్రమాదాలు, ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించేందుకు సంబంధిత నిబంధనలు, భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఇలాంటి అక్రమ నిల్వలు లేదా ప్రమాదకర కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

"మహేశ్వరం పేరెడు" భూములపై విచారణ జరపాల్సిందే

- ప్లాట్లు కొన్న బాధితుల తరపున కేఎల్ఆర్ సానుకూలంగా ఉన్నారు.
- మహేశ్వరం మండల మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్.

మహేశ్వరం అక్టోబరు 29 (నగరనిజం), : పేరేడు భూములపై విచారణ జరిపేంతవరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదని మహేశ్వరం మండల మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం మహేశ్వరం మండల కేంద్రంలోని గడికోట ప్రాంగణంలో పేరేడు భూముల సమస్యపై ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరిగే ప్రాంతాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకొని దేవాలయాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆయన బిఆర్ఎస్ నేతలపై పరోక్షంగా విమర్శించారు. పేరడు భూముల్లో ప్లాట్లుకొనుకున్న బాధితుల తరఫున స్థానిక కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జి కేఎల్ఆర్ తో చర్చించామని వారి పట్ల కేఎల్ఆర్ సానుకూలంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నాయకులు తనను "గుడి చుట్టూ తిరిగి గుడి వెనక దండం పెడుతుండని విమర్శించిన వ్యాఖ్యల" ను తక్షణమే విరమించుకోవాలని ఆయన హెచ్చరించారు. తాను ఓడిపోయిన గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నానని తెలిపారు. గతంలో కుల సంఘాల భవనాల కంటూ మభ్యపెట్టి ఓట్లు దండుకొని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ నాయకులు కోర్టులను సైతం తప్పుదోవ పట్టించి ప్లాట్లను రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారని ఆయన విమర్శించారు. రెవెన్యూ శాఖ అధికారులు తక్షణమే పేరెడు భూములపై విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బంగరిగల్ల లాజర్ ,ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి. గదగూటి జంగయ్య, పుట్ల గారి చందు, నడికుడ రాకేష్ , ఏపూరి నరసింహ, హాజిబాబా, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మహిళా ఐక్యవేదిక కార్యాలయం ప్రారంభం

మేడ్చల్ అక్టోబర్ 29;తెలంగాణ మహిళా ఐక్యవేదిక కార్యాలయాన్ని మేడ్చల్ జిల్లా బాలాజీ నగర్ లోని ముత్తుస్వామి వికలాంగుల కాలనీలో గురువారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షురాలు దండు లక్ష్మీ ముదిరాజ్ మాట్లాడుతూ రోజురోజుకు మహిళల పట్ల ఆగడాలు, అరాచకాలు, వేధింపులు పెరుగుతున్నాయని మహిళలకు రక్షణగా వారి సమస్యల పరిష్కారం కోసం తాము తెలంగాణ మహిళా ఐక్యవేదికను ప్రారంభించినట్లు తెలిపారు .మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తమ సంఘాన్ని సంప్రదించిన తో వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మంజుల జి .ఉపేంద్ర పి. లక్ష్మి , ది.విలీన, ఈ .యాదమ్మ మమత, నిర్మల, ఎల్లమ్మ, కరుణ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు

రూత్ సంకల్పం ఎందరికో స్ఫూర్తిదాయకం

- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్
- వివక్షను జయించి ఎమర్జెన్సీ మెడిసిన్‌లో ఎండీ పూర్తిచేసిన దేశంలోనే తొలి ట్రాన్స్ మహిళగా ఘనత
- పేదరికం నుంచి వైద్యరంగంలో చరిత్ర సృష్టించిన రూత్ జాన్ పాల్

ఖమ్మం: (నగర నిజం బ్యూరో) అక్టోబర్ 29: ఖమ్మం : పేదరికం సామాజిక వివక్షను అధిగమించి వైద్యరంగంలో అరుదైన ఘనత సాధించిన ఖమ్మం నగరం రమణగుట్టకు చెందిన డాక్టర్ కొయ్యల రూత్ జాన్ పాల్ జీవన ప్రస్థానం అందరికీ స్ఫూర్తిదాయకమని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఐపీఎస్ కొనియాడారు 58వ డివిజన్‌కు చెందిన రూత్ జాన్ పాల్ నిరుపేద దళిత కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ పట్టుదలతో చదువుకుని ఎమర్జెన్సీ మెడిసిన్‌లో ఎండీ పూర్తి చేయడం అభినందనీయమన్నారు దేశంలోనే ఈ ఘనత సాధించిన తొలి ట్రాన్స్ మహిళగా ఆమె నిలిచారని పేర్కొన్నారు ఒకప్పుడు వ్యవసాయ కూలీగా పనిచేస్తూ వివక్షను ఎదుర్కొన్న ఆమె న్యాయపోరాటం చేస్తూ తన లక్ష్యాన్ని చేరుకోవడం అసాధారణ విజయమన్నారు ప్రస్తుతం సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రి అత్యవసర విభాగంలో వైద్యురాలిగా సేవలందిస్తూ ఎంతోమంది ప్రాణాలను కాపాడుతున్నారని తెలిపారు అడ్డంకులు ఎన్ని ఎదురైనా ఆత్మవిశ్వాసం పట్టుదలతో ముందుకు సాగితే అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చని రూత్ జాన్ పాల్ నిరూపించారని సజ్జనార్ ప్రశంసించారు . ఆమె భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని , మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు .

నగరనిజం

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి: గద్దె విజయ్ నేత

హైదరాబాద్, అక్టోబర్ 29, (నగర నిజం) : తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని మల్కాజిగిరి టీడీపీ హక్కుల కమిటీ సభ్యుడు గద్దె విజయ్ నేత డిమాండ్ చేశారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల ఫీజులు చెల్లించలేక విద్యార్థులు చదువుల విషయంలో ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. కొన్ని కళాశాలలు ఫీజుల కోసం ఒత్తిడి చేయడం, ధ్రువపత్రాలు పొందడంలో ఇబ్బందులు ఎదురవడం వల్ల ఉన్నత విద్యను కొనసాగించడంతో పాటు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడంలోనూ సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కళాశాలల సమస్యలను సైతం పరిష్కరించాలని, అర్హులైన విద్యార్థులకు సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ అందేలా స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని విజ్ఞప్తి చేశారు.విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని గద్దె విజయ్ నేత డిమాండ్ చేశారు. ఆయన బి.ఎన్.రెడ్డి డివిజన్ టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేసినట్లు తెలిపారు.

కరెంట్ షాక్‌తో గాయపడిన గ్రామ పంచాయతీ ఎలక్ట్రీషియన్‌కు ఎమ్మెల్యే పరామర్శ

జగిత్యాల అక్టోబర్ 29,(నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ ఎలక్ట్రీషియన్ గడ్డం భూమయ్య విధులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై గాయపడ్డారు. జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భూమయ్యను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోహన్, పంచాయతీ కార్యదర్శి నరేశ్, వార్డు సభ్యులు భూమేశ్, విష్ణు, గ్రామస్థులు పాల్గొన్నారు.

త్వరలో తూప్రాన్ కోర్టు అందుబాటులోకి

- చివరి దశలో తూప్రాన్ కోర్టు భవన నిర్మాణ పనులు
- కోర్టు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా న్యాయమూర్తి నీలిమ.
- తూప్రాన్ కోర్టు భవనాన్ని పరిశీలించిన జిల్లా న్యాయమూర్తి
- పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు
- కాంట్రాక్టర్, పంచాయతీరాజ్ అధికారులతో జిల్లా న్యాయమూర్తి సమీక్ష.

మెదక్ బ్యూరో : నగర నిజం ::తూప్రాన్: మెదక్ జిల్లా న్యాయమూర్తి నీలిమ తూప్రాన్‌లో నిర్మాణం చివరి దశలో ఉన్న కోర్టు భవనాన్ని సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. కోర్టు భవనం త్వరలోనే అందుబాటులోకి రానున్న నేపథ్యంలో మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కోర్టు భవనానికి సంబంధించిన పెండింగ్ పనులను పరిశీలించిన జిల్లా న్యాయమూర్తి నీలిమ, పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని పంచాయతీరాజ్ అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచించారు. అవసరమైన ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నరేంద్ర గౌడ్, జిల్లా కోర్టు సూపరింటెండెంట్, తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ రమేష్, ఎస్సై గంగరాజు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండండి - పెద్ద షాపూర్ సీఐ సురేందర్ రెడ్డి

- జూకల్ గ్రామంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవం
- సీఐ సురేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన గులాబీ నేత రాళ్ల బండి ప్రసాద్ గౌడ్
- యువతకు దిశా నిర్దేశం చేసిన సీఐ సురేందర్ రెడ్డి

రాజేంద్రనగర్, అక్టోబర్ 29(నగరనిజం ప్రతినిధి)యువత మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పెద్ద షాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై. సురేందర్ రెడ్డి హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూనే ప్రతి ఒక్కరూ నేరాల నియంత్రణ కోసం పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం రాత్రి రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని జూకల్ గ్రామంలో పోలీసులు నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమానికి సీఐ సురేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఐ సురేందర్ రెడ్డి.... పోలీసు అమరవీరుల త్యాగాలను యువత మర్చిపోరాదు అన్నారు. నేరాల నియంత్రణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తుంటారని, అందువల్ల నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని ఆయన సూచించారు. ప్రధానంగా నేటి సమాజంలో యువత చెడు అలవాట్లతో జీవితాలను నాశనం చేసుకుంటున్నారని సీఐ సురేందర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు అలవాటు పడుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, మత్తు పదార్థాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. మరోవైపు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పోలీసులు నిరంతరం కృషి చేస్తుంటారని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని సీఐ సురేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గ్రామంలో ఎక్కడైనా సరే సంఘ వ్యతిరేక కార్యకలాపాలు జరిగినట్లుగా తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. సీఐ సురేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన రాళ్ల బండి ప్రసాద్ గౌడ్పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాన్ని పురస్కరించుకొని జూకల్ గ్రామంలో నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమా ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ సురేందర్ రెడ్డి తో పాటు ఇతర పోలీసు అధికారులను బీఆర్ఎస్ పార్టీ యువ నేత, స్థానిక సర్పంచ్ తనయుడు రాళ్ల బండి ప్రసాద్ గౌడ్ శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించారు. శాంతి భద్రతల పరిరక్షణకు విషయంలో పోలీసులకు సంపూర్ణ సహకార అందిస్తామని ప్రసాద్ గౌడ్ ప్రకటించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బందికి ఆయన ఘనంగా నివాళి అర్పించారు.

కౌమార ఆరోగ్యసేవలు వారి జ్ఞానం నైపుణ్యాలపై శిక్షణ పాన్‌గల్

అక్టోబర్ 29 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) గురువారం పాన్ గల్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డా. పరిమళ ఆధ్వర్యంలో కౌమార ఆరోగ్య సేవలు వారి జ్ఞానం మరియు నైపుణ్యాలను బలోపేతం చేయడానికి ఆరోగ్య కార్యకర్తలకు మరియు ఆశా వర్కర్లకు పీర్ ఎడ్యుకేటర్ గ్రూప్ శిక్షణ నిర్వహించబడింది. ఈ శిక్షణలో భాగంగా కౌమార ఆరోగ్యంపై అవగాహన, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, బహిష్టు పరిశుభ్రత, మానసిక ఆరోగ్యం, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, నివారణ మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి పద్ధతుల గురించి తెలియజేసినారు, ఆశా వర్కర్లు కౌమార ఆరోగ్య సమస్యలను గుర్తించడం, ఆరోగ్య విద్యను అందించడం, పీర్ గ్రూప్ కార్యకలాపాలను ప్రోత్సహించడం మరియు యుక్తవయస్సులోని వారికి తగిన ఆరోగ్య సదుపాయాలను సూచించడంలో వారి బాధ్యతలపై దృష్టి సారించారని తెలిపారు. సమాజ భాగస్వామ్యం మరియు సమర్థవంతమైన కౌన్సెలింగ్ యొక్క ప్రాముఖ్యతను గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ సంజీవ్ సూపర్వైజర్లు శాంతమ్మ, సుమనశ్రీ హెల్త్ అసిస్టెంట్స్ రామచందర్, మదన గోపాల్ హెల్త్ అసిస్టెంట్స్ ఆశాకార్యకర్తలు, కార్యాలయ సహాయకుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

50 ప్రభుత్వ పాఠశాలలకు ఇంగ్లీష్ కథల పుస్తకాలు, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు

జగిత్యాల అక్టోబర్ 29,(నగర నిజం) ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంపొందించేందుకు ఎద్యుమార్గం స్వచ్ఛంద సంస్థ ముందుకొచ్చింది. సంస్థ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలోని 50 ప్రభుత్వ పాఠశాలలకు ఇంగ్లీష్ కథల పుస్తకాలు, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలను అందజేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారి కె. రాము అభినందించారు.గురువారం నిర్వహించిన కార్యక్రమంలో కొన్ని పాఠశాలలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయులకు డీఈఓ పుస్తకాలను అందజేశారు. విద్యార్థులు కథల పుస్తకాలను చదవడం ద్వారా ఆంగ్ల పదజాలం, చదవడం, అర్థం చేసుకునే సామర్థ్యాలను మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉపయోగపడేలా పుస్తకాలను అందజేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎద్యుమార్గం స్వచ్ఛంద సంస్థ చైర్‌పర్సన్ మార్గం నాగమణిని అభినందించారు. కార్యక్రమంలో అమర్‌నాథ్ రెడ్డి, సురేష్, సంఘ నాయకులు, ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేముల రమేష్ గౌడ్ ఇంట్లో ఆధార్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

- ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఆధార్ పార్టీ
- పార్టీ అధ్యక్షుడు డా. శేషగిరిరావు ప్రకటన
- అభ్యర్థుల విజయానికి నాయకులు సమష్టిగా పనిచేయాలి





హైదరాబాద్, అక్టోబర్ 29 నగర నిజం: ఆధార్ పార్టీ హైదరాబాద్ సిటీ నాయకుల ఆత్మీయ సమ్మేళనం జనగామ జిల్లా అధ్యక్షుడు వేముల రమేష్ గౌడ్ నివాసంలో గురువారం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ అధ్యక్షుడు డా. శేషగిరిరావు ముఖ్య అతిథిగా హాజరై నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డా. శేషగిరిరావు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆధార్ పార్టీ పోటీ చేయనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు రాజారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇన్‌చార్జి జెట్టి శ్రీనివాస్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎం.ఎం. గౌడ్, ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మంతపురి శ్రీకాంత్ గౌడ్, పార్టీ నాయకుడు కరుణాకర్, నాగర్ కర్నూల్ నియోజకవర్గ ఇన్‌చార్జి సాయిబాబు, అంబర్‌పేట నియోజకవర్గ ఇన్‌చార్జి సావిత్రి, ఉప్పల్ మహిళా నాయకురాలు విజయ తదితరులు పాల్గొన్నారు.

బెంగళూరు, మైసూరుకు జగిత్యాల పీఎం శ్రీ బృందం

జగిత్యాల అక్టోబర్ 29,(నగర నిజం)పీఎం శ్రీ పాఠశాలల్లో విద్యాబోధన, పాఠశాలల నిర్వహణలో నూతన విధానాలను అధ్యయనం చేసేందుకు జగిత్యాల జిల్లా పీఎం శ్రీ బృందం బెంగళూరు, మైసూరుకు ఎక్స్‌పోజర్ విజిట్‌కు బయలుదేరింది. ఈ పర్యటనలో భాగంగా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సీ), ఐఏఆర్‌ఈ, ఎన్‌సీఈఆర్‌టీ వంటి విద్యాసంస్థలను సందర్శించి ఆధునిక బోధనా పద్ధతులు, వినూత్న విద్యా విధానాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపునకు అమలు చేస్తున్న కార్యక్రమాలను అధ్యయనం చేయనున్నారు. ఈ పర్యటన ద్వారా తెలుసుకున్న ఉత్తమ విధానాలను జగిత్యాల జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలల్లో అమలు చేసి విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అవకాశం కలగనుంది.

జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ తరలించే వరకు పోరాటం

- ఈటల రాజేందర్ పాదయాత్రకు నాయకోటి పవన్ కుమార్ మద్దతు
- మూడో రోజుకు చేరిన పాదయాత్ర.. ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ

ఎల్బీనగర్, అక్టోబర్ 29: జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను తరలించాలని డిమాండ్ చేస్తూ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర మూడో రోజు కొనసాగింది. ఈ పాదయాత్రలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ పాల్గొని తన మద్దతు తెలిపారు. డంపింగ్ యార్డ్ కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు దుర్వాసన, వాయు కాలుష్యం, దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు డంపింగ్ యార్డ్‌ను అక్కడి నుంచి తరలించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న డంపింగ్ యార్డ్ సమస్యపై ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు చేపట్టాలని నాయకులు కోరారు. ఈ పాదయాత్రలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ నాయకులు, రంగారెడ్డి జిల్లా అర్బన్ నాయకులు, కార్యకర్తలతో పాటు కొత్తపేట డివిజన్ బీజేపీ నాయకులు వగ్గల సుందర్ నారాయణ, కొత్త తిరుమల, ఊరెళ్లి రామకృష్ణ, శరన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో.. పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- రక్తదానం ప్రాణదానంతో సమానం
- గంజాయి, డ్రగ్స్ కు యువత దూరంగా ఉండాలి
- ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి
- శాస్త్ర గార్డెన్ లో మెగా రక్తదాన శిబిరం
- పాల్గొన్న పలు కళాశాలల విద్యార్థులు, యువకులు, జర్నలిస్టులు
- సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది సైతం రక్తదానం

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 30 (నగరనిజం) : విధి నిర్వహణలో పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల సంధర్భంగా గురువారం ఇబ్రహీంపట్నంలోని శాస్త్ర గార్డెన్ లో ఇబ్రహీంపట్నం పోలిసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదానం శిబిరంలో పలు కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు, యువకులు, పోలీస్ సిబ్బంది అత్యధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. మెగా రక్తదాన శిబిరాన్ని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోలీస్ శాఖ శాంతిభద్రతల పరిర క్షణ, ప్రజా రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నామని చెప్పారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని కొనియాడారు. అక్టోబర్ 21 పోలీసుల అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని వారి కుటుంబాలను ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో తమ పోలీసులు కలిసి కుటుంబ స్థితిగతులు తెలుసుకోవడం జరుగుతుందని వివరించారు. తమకు తోచిన ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబాలకు అందజేస్తున్నామన్నారు. పోలీసుల అమరత్వాన్ని కొనియాడుతూ అవగాహన సదస్సులు, ర్యాలీలు, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పోలీసు అమరుల కుటుంబాలకు ప్రభుత్వ యంత్రాంగం అండగా ఉంటుందని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలన్నారు. గ్రామాల్లో సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. శాంతి, భద్రతల విషయంలో పోలిసులకు ప్రజలంతా సహకరించాలని కోరారు.

• రక్తదానం ప్రాణదానంతో సమానం

రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి అన్నారు. రక్తదానం చేయడం వల్ల ఆపదలో వారి ప్రాణాలు కాపాడటానికి ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అన్ని దానాల కన్న ప్రాణదానం మిన్న అనే నినాదాన్ని పలు కళాశాలల విద్యార్థులు, యువకులు నిజం చేశారని చెప్పారు. విద్యార్థులు, యువకులు, పోలీసులు సైతం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయం అన్నారు. రక్తదానం చేయడం వల్ల మనుషులను ప్రాణాపాయం నుండి కాపాడగలుగుతామన్నారు. రక్తదానం చేయడంతో మూడు రకాలుగా మనుషులకు ఉపయోగపడుతుందని అన్నారు. ఇప్పటికే రక్త నిల్వలు పడిపోయి ఆపదలో ఉన్నవారికి రక్తం అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. దాని ఫలితంగా అనేక మంది అభాగ్యులు ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. అందుకే రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ నాలుగు సార్లు రక్తదానం చేయవచ్చని వైద్యులు చెపుతున్నారని, కనీసం ఒకసారి రక్తదానం చేయడం వల్ల ఎంతోమంది ప్రాణాలను కాపాడగలుగుతామని చెప్పారు. రక్తం అందుబాటులో లేక వందలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి యువత ముందుకు వచ్చి రక్తదానం చేస్తే, ఆపదలో ఉన్నవారికి రక్తం అందుబాటులో ఉంటుందని చెప్పారు. కాబట్టి ప్రతి

• డ్రగ్స్, గంజాయి, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

గంజాయి, డ్రగ్స్ కు యువత, విద్యార్థులు, దూరంగా ఉండాలని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి సూచించారు. సమయాన్ని వృథాగా చేస్తూ మత్తు పదార్థాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. బుద్ధిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లలను చదివిస్తున్నారని, వారి కలలను నిజం చేయాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉందన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులకు, యువతకు పోలీస్ యంత్రాంగం అండగా ఉంటుందన్నారు. రక్తదాన శిబిరంలో విద్యార్థులు సైతం రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. రక్తదాన శిబిరంలో భాగస్వాములైన 150 మందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతర రక్తదానం చేసిన విద్యార్థులకు, యువకులకు, సిబ్బందికి పోలీసులు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డి, సీఐలు మహేందర్ రెడ్డి, మధు, సత్యనారాయణ, నందీశ్వర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ జితేందర్ రెడ్డి, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, అధ్యాపకులు, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

బంజారా కాలనీలో ప్రజా కేర్ ఆసుపత్రి ప్రారంభం

- ప్రారంభోత్సవంలో పాల్గొన్న హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి
- స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరం

ఎల్బీనగర్, అక్టోబర్ 29 (ఎన్ ఎన్ న్యూస్): హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రజా కేర్ బహుళ వైద్య ప్రత్యేకతల ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. బంజారా కాలనీతో పాటు హయత్‌నగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఈ ఆసుపత్రి ఎంతగానో దోహదపడుతుందని ఆయన అన్నారు. వివిధ వైద్య విభాగాలకు సంబంధించిన సేవలు స్థానికంగానే అందుబాటులోకి రావడం వల్ల ప్రజలకు సమయం ఆదా కావడంతో పాటు మెరుగైన వైద్యం పొందేందుకు సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఆధునిక వైద్య సదుపాయాలతో నాణ్యమైన సేవలు అందించాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రజా కేర్ ఆసుపత్రి మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పెద్ది రాజు యాదవ్, నిర్వహణ భాగస్వామి రాజేందర్, జీవన్ అన్న మిత్రబృందం సభ్యులు పాండల శ్రీధర్, బద్దం రవీందర్ రెడ్డి, బీజేపీ నాయకులు జంజ్య నాయక్, బాలు నాయక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలూరు పీటి భూములపై రాష్ట్ర విజిలెన్స్ కమిటీ విచారణ

- రూ.300 కోట్ల భూముల వివాదంపై సమగ్ర విచారణ జరపాలి రైతులు,
- వివాదాస్పద లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి

మహేశ్వరం అక్టోబరు 29 (నగరనిజం),:మహేశ్వరం మండల పరిధిలోని, తుమ్మలూరు గ్రామంలోని సర్వే నంబర్లు 371, 372, 377లోని పీటి భూముల వివాదంపై రాష్ట్ర విజిలెన్స్ కమిటీ విచారణ చేపట్టింది. రైతుల ఫిర్యాదు మేరకు గురువారం మహేశ్వరం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రెవెన్యూ రికార్డులను పరిశీలించడంతో పాటు, రెవెన్యూ అధికారులతో కలిసి వివాదాస్పద భూములను క్షేత్రస్థాయిలో సందర్శించింది.తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, కొందరు రెవెన్యూ అధికారుల సహకారంతో తప్పుడు నివేదికలు రూపొందించి, జేబి ఇన్‌ఫ్రా, కాంక్రీట్ ఇన్‌ఫ్రా, భువన్ ఇన్‌ఫ్రా సంస్థల ద్వారా తమ భూములను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని పిటి రైతులు ఆరోపిస్తున్నారు.తహసిల్దార్ సమర్పించిన నివేదికల్లో పరస్పర విరుద్ధమైన వివరాలు ఉన్నాయని, వాటి తయారీపై కూడా సమగ్ర విచారణ జరపాలని రైతులు కోరుతున్నారు.తుమ్మలూరు గ్రామంలోని ఈ భూముల విలువ సుమారు రూ.300 కోట్లు ఉంటుందని రైతులు పేర్కొంటూ, తమ భూములను కాపాడి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని బాదిత రైతులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా, భూముల హక్కులు, రెవెన్యూ రికార్డులు, లేఅవుట్ అనుమతులపై స్పష్టత వచ్చే వరకు వివాదాస్పద లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేయవద్దని ప్రజలకు బాదితరైతులు విజ్ఞప్తి చేశారు.

బాకారం గ్రామంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

మొయినాబాద్, అక్టోబర్ 29 (నగర నిజాం): బాకారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చేవెళ్ల శాసనసభ్యులు కాలె యాదయ్య చేతుల మీదుగా, అలాగే మైనాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సోనియాదర్శన్ , ఎం ర్ ఓ గౌతమ్ కుమార్ సమక్షంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాకారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంధి అనిల్ ముదిరాజ్, బాకారం 10వ వార్డు సభ్యులు దినేష్ రెడ్డి, స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వివిధ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పేద ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తోందని తెలిపారు. ఈ పథకాల ద్వారా ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం అందడమే కాకుండా, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద రోగులకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు సహాయం సకాలంలో అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

బంజారా కాలనీలో ప్రజా కేర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం

- ముఖ్య అతిథిగా హాజరై ఆసుపత్రిని ప్రారంభించిన కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్
- ఆసుపత్రి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పెద్ది రాజు యాదవ్, నిర్వహణ భాగస్వామి రాజేందర్,
- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరం

ఎల్బీనగర్,అక్టోబర్ 29 (నగర నిజం): హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రజా కేర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు, మాజీ కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. బంజారా కాలనీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఆసుపత్రి ఉపయోగపడాలని ఆకాంక్షించారు. స్థానికంగా ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పెద్ది రాజు యాదవ్, నిర్వహణ భాగస్వామి రాజేందర్, జీవన్ అన్న మిత్రబృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- వికలత్వ, క్యాన్సర్ వార్డును సందర్శించిన అదనపు కలెక్టర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 నగర నిజం, :ప్రభుత్వ ఆసుపత్రిలోని వికలత్వ నిర్ధారణ కేంద్రం మరియు క్యాన్సర్ వార్డును జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ సందర్శించి, అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా వికలత్వ నిర్ధారణ కేంద్రంలో దివ్యాంగులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, నిర్ధారణ ప్రక్రియ, వారికి అందిస్తున్న సేవల గురించి సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసరమైన సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అనంతరం క్యాన్సర్ వార్డును సందర్శించి, చికిత్స పొందుతున్న రోగుల పరిస్థితి, వారికి అందుతున్న వైద్య సేవలు, వార్డులో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని వైద్యులు, ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో అధికారులు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ శుభోత్ , ఈఈ పి ఆర్ ఉమేష్ , వైద్యులు, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వికసిత్ భారత్ లక్ష్యసాధనలో యువత భాగస్వామ్యం కావాలి

- సమాజ సమస్యలపై చర్చ దేశ భవిష్యత్తుపై యువత గళం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 నగర నిజం :కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మేరా యువ భారత్ (మై భారత్), వికారాబాద్ జిల్లా ఆధ్వర్యంలో అక్టోబర్ 29, 2026న వికారాబాద్‌లోని శ్రీ అనంత పద్మనాభ ఆర్ట్స్, సైన్స్ అండ్ కామర్స్ కళాశాలలో యువ సంవాద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యువతలో ప్రజాస్వామ్యంపై అవగాహన పెంపొందించడం, ప్రజాస్వామ్య ప్రక్రియల్లో చైతన్యవంతమైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, దేశ నిర్మాణంలో యువత పాత్రను వివరించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో 250 మందికి పైగా విద్యార్థులు, యువతీ యువకులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా అక్టోబర్ 26 నుంచి నవంబర్ 5, 2026 వరకు 500 విశ్వవిద్యాలయాలు, కళాశాలలు మరియు విద్యాసంస్థల్లో నిర్వహిస్తున్న వికసిత్ భారత్ యువ సంవాద్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా యువజన మరియు క్రీడల అధికారి బి. నర్సింహులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే మేరా యువ భారత్ వికారాబాద్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి స్నేహల్ జ్ఞానేశ్వర్ బసుట్కర్, యువ ఐకాన్ ఆర్. రాకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి శ్రీ బి. నర్సింహులు మాట్లాడుతూ యువత అభివృద్ధిలో క్రీడలు, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత పౌరసత్వం ఎంతో ముఖ్యమైనవని తెలిపారు. మై భారత్ ద్వారా యువత నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, దేశ నిర్మాణ కార్యకలాపాల్లో పాల్గొనే అవకాశాలు ఉన్నాయని వివరించారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని, ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలుసుకోవాలని, ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ వికారాబాద్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి స్నేహల్ జ్ఞానేశ్వర్ బసుట్కర్ మాట్లాడుతూ మై భారత్ కార్యక్రమ లక్ష్యాలు, యువతకు అందుబాటులో ఉన్న వివిధ అవకాశాల గురించి విద్యార్థులకు వివరించారు. మై భారత్ పోర్టల్‌లో యువత నమోదు చేసుకునే విధానాన్ని, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, అనుభవపూర్వక అభ్యాస కార్యక్రమాలు, యువజన అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యకలాపాల్లో పాల్గొనే అవకాశాలను వివరించారు. యువత తమ ప్రతిభ, ఆలోచనలు, శక్తిసామర్థ్యాలను సమాజాభివృద్ధికి వినియోగించుకోవాలని, వికసిత్ భారత్ఏ2047 లక్ష్య సాధనలో చురుకైన పాత్ర పోషించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా విద్యార్థులు, ముఖ్య అతిథి మధ్య ముఖాముఖి చర్చ నిర్వహించారు. పాలనలో యువత భాగస్వామ్యం, పౌర బాధ్యతలు, తొలిసారి ఓటు హక్కు వినియోగించుకునే యువత పాత్ర వంటి అంశాలపై విద్యార్థులు ప్రశ్నలు అడిగి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రశ్నలకు స్పందించిన శ్రీ బి. నర్సింహులు ప్రజాస్వామ్య వ్యవస్థలపై అవగాహన పెంపొందించుకోవడం, సమకాలీన ప్రజా సమస్యలపై సమాచారాన్ని తెలుసుకోవడం, వాస్తవాల ఆధారంగా స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. యువత తమ అభిప్రాయాలను నిర్భయంగా వ్యక్తపరచాలని, నిర్మాణాత్మక ప్రశ్నలు అడగాలని, పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలనకు తమ వంతు సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో మై భారత్ వాలంటీర్లు డి. శ్రీశైలం, శ్రీ కె. రవి, శ్రీ సాయివర్ధన్ రెడ్డి, శ్రీ మహిపాల్ రెడ్డి మరియు శ్రీ పాల ప్రవీణ్ విశేష కృషి చేశారు. యువతను సమీకరించడం, కార్యక్రమ ఏర్పాట్లు, సమన్వయం, కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించడంలో వారు చురుకైన పాత్ర పోషించారు. వారి సేవలు మై భారత్ ప్రోత్సహిస్తున్న స్వచ్ఛంద సేవా స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచాయి. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న విద్యార్థులు, యువత లోక్‌తాంత్రిక్ ప్రతిజ్ఞ (ప్రజాస్వామ్య ప్రతిజ్ఞ) చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడం, బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించడం, ప్రజాస్వామ్య ప్రక్రియల్లో చైతన్యవంతంగా పాల్గొనడం పట్ల తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. అనంతరం నూ్రూ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి. రామచంద్రయ్య వందన సమర్పణ చేయడంతో కార్యక్రమం ముగిసింది. యువ సంవాద్ కార్యక్రమం ద్వారా యువతకు ప్రజాస్వామ్య వ్యవస్థలపై మరింత అవగాహన కల్పించడంతో పాటు దేశాభివృద్ధిలో వారి క్రియాశీలక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. యువశక్తిని దేశ నిర్మాణంలో ప్రధాన భాగస్వామిగా తీర్చిదిద్దుతూ, వికసిత్ భారత్ఏ2047 లక్ష్య సాధనకు యువత ఆలోచనలు, ఆశయాలు, బాధ్యతలను కార్యరూపంలోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.

బషీరాబాద్ కాంగ్రెస్‌లో విభేదాలకు చెక్.. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డితో నేతల భేటీ

- పార్టీలో విభేదాలు లేవు.. అందరం కలిసికట్టుగా పనిచేస్తాం
- అభివృద్ధి, భవిష్యత్తు కార్యాచరణపై చర్చ

నగర నిజం తాండూర్ ప్రతినిధి అక్టోబర్ 29::::వికారాబాద్ జిల్లా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డితో బషీరాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మండలంలో పార్టీ పరిస్థితులు, కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించినట్లు నాయకులు తెలిపారు.

• కాంగ్రెస్‌లో విభేదాలకు తావులేదు

బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని, నాయకులంతా ఐక్యంగా కలిసి పనిచేస్తున్నారని నేతలు స్పష్టం చేశారు. పార్టీకి సంబంధించి జరుగుతున్న అసత్య ప్రచారాలను నమ్మాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. బషీరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీకి బలమైన ప్రాంతమని, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం కొనసాగుతోందని వెల్లడించారు.

• అభివృద్ధి కార్యక్రమాలే లక్ష్యం

ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి నాయకత్వంలో గత రెండేళ్లుగా బషీరాబాద్ మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని నాయకులు తెలిపారు. మండల అభివృద్ధికి మరింత కృషి చేయడంతో పాటు పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు సమష్టిగా పనిచేస్తామని పేర్కొన్నారు.

• ఎమ్మెల్యే పర్యటనలో కలిసి పాల్గొంటాం

శుక్రవారం బషీరాబాద్ మండలంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చేపట్టనున్న పర్యటనలో నాయకులందరం కలిసి పాల్గొంటామని వెల్లడించారు. పార్టీ ఐక్యతను చాటుతూ, ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు సమన్వయంతో ముందుకు సాగుతామని తెలిపారు.

తూప్రాన్ పెద్ద చెరువులో యువకుడి మృతి.. ఇద్దరు నిందితులు అరెస్ట్

మెదక్ బ్యూరో : నగర నిజం : తూప్రాన్: తూప్రాన్ పట్టణంలోని పెద్ద చెరువులో నీటిలో మునిగి సుబ్రహ్మణ్యం అలియాస్ మున్నా మృతి చెందిన ఘటనకు సంబంధించి ఇద్దరు నిందితులను తూప్రాన్ పోలీసులు అరెస్ట్ చేశారు. మృతుడి తల్లి కళ్లెం శ్యామల ఇచ్చిన ఫిర్యాదు మేరకు తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా మృతుడు సుబ్రహ్మణ్యంతో ప్రవీణ్, చైతన్య అనే ఇద్దరు వ్యక్తులు గొడవ పడినట్లు పోలీసులు గుర్తించారు. గొడవ అనంతరం జరిగిన సంఘర్షణలో నిందితులు మాట్లాడిన మాటల కారణంగా సుబ్రహ్మణ్యం చెరువులో మునిగి మృతి చెందినట్లు మృతుడి తల్లి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తులో సేకరించిన వివరాల ఆధారంగా ప్రవీణ్, చైతన్యలను నిందితులుగా గుర్తించి పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఇద్దరు నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు. చిన్న వివాదాలను గొడవలుగా మార్చుకోవద్దుచిన్నచిన్న వివాదాలను పెద్ద గొడవలుగా మార్చుకోకుండా ప్రజలు సంయమనం పాటించాలని పోలీసులు సూచించారు. ఆవేశంలో మాట్లాడే మాటలు, చేసే పనులు ఇతరుల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై కాంగ్రెస్ ఫోకస్

- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి
- క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి
- పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బాతుల నాగరాజు

నగర నిజం తాండూర్ ప్రతినిధి అక్టోబర్ 29::::రంగారెడ్డి--మహబూబ్‌నగర్--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో తాండూరు నియోజకవర్గంలో ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్ణయించారు. అర్హులైన పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేయించేందుకు క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.గురువారం తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బాతుల నాగరాజు ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటరు నమోదుపై నాయకుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలోని అర్హులైన పట్టభద్రులందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.ఓటరు నమోదు ప్రక్రియపై పట్టభద్రులకు ఎలాంటి సందేహాలు ఉన్నా, దరఖాస్తుల సమర్పణలో సహాయం అవసరమైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు అందుబాటులో ఉంటారని తెలిపారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటరు నమోదుపై అవగాహన కల్పించడంతో పాటు, నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు పార్టీ శ్రేణులు చొరవ తీసుకోవాలని సూచించారు.పట్టభద్రులు ఓటరు నమోదు వివరాలు, ఇతర సందేహాల నివృత్తి కోసం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని లేదా సంబంధిత కౌన్సిలర్లు, పార్టీ వార్డు అధ్యక్షులను సంప్రదించాలని బాతుల నాగరాజు సూచించారు. క్షేత్రస్థాయిలో అర్హులను గుర్తించి, ప్రతి ఒక్కరూ ఓటరు నమోదులో భాగస్వాములయ్యేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కరణం పురుషోత్తం రావు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు బాల్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, కౌన్సిలర్లు బంటు వేణు, జంటుపల్లి వెంకటే, ఎల్లప్ప తదితరులతో పాటు వార్డు కమిటీ అధ్యక్షులు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

Edited & Printed and Owner, Publisher Yela Purushotham, (Regd): H-No 11-21-890,Ntr Nagar, L.B nagar Saroor Nagar Mandal, Rangareddy-Dist, 500074, Printed Y.P.S Publications H-No 11-21-890, Ntr Nagar, L.B nagar, Saroor Nagar Mandal, Rangareddy-Dist, TELANGANA-500074, Editor Yela Purushotham.
(H.O): Plot no:31, H-No 1-13, kuntloor road, Near Hayathanagar, Pedda amberpet,AbdullapurMettu Mandal, Rangareddy Dist-501505, TELANGANA-501505,RNI NO/ PRGI NO: APTEL/2013/54450. (PH NO:8247467562) Email: nagaranijam@gmail.com.Whatsapp no: 8247467562, WEBSITE: WWW.NAGARANIJAM.COM.

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు బీఎంఆర్ ఫౌండేషన్ చేయూత

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో ఇంగ్లీష్, తెలుగు మీడియాల్లో స్టడీ మెటీరియల్ అందజేత

నగర నిజం తాండూర్ ప్రతినిధి అక్టోబర్ 29:::వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు బీఎంఆర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రంథాలయానికి ఉచిత స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఇంగ్లీష్, తెలుగు మీడియాల్లో అందుబాటులో ఉండేలా ఈ మెటీరియల్‌ను సమకూర్చారు.ప్రభుత్వ ఉద్యోగాల సాధనే లక్ష్యంగా గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు, స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉండటం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో గ్రంథాలయానికి స్టడీ మెటీరియల్ అందించడం ద్వారా యువతకు చదువులో మరింత ప్రోత్సాహం లభించనుంది.పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువత ఆర్థిక ఇబ్బందులను అధిగమించి, అవసరమైన అధ్యయన సామగ్రిని పొందేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయి. గ్రంథాలయాన్ని వినియోగించుకుంటూ అభ్యర్థులు ప్రణాళికాబద్ధంగా చదివి, పట్టుదలతో సాధన చేసి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఈ కార్యక్రమం యువతకు ప్రోత్సాహాన్నిస్తోంది.యువత విద్యాభివృద్ధికి, నిరుద్యోగులకు సహకారం అందించాలనే లక్ష్యంతో బీఎంఆర్ ఫౌండేషన్ చేపట్టిన ఈ కార్యక్రమం పోటీ పరీక్షల అభ్యర్థులకు ఉపయోగపడనుంది.

నేడే 70ఎంఎం స్క్రీన్‌పై తలుక్కున మెరవనున్న ఓనా సిద్దయ్య

- నేడు శంషాబాద్ కు ప్రముఖ బాలీవుడ్ నటుడు సోనూసూద్ రాక
- శంషాబాద్ జెడ్పీహెచ్ఎస్ స్కూల్ మైదానంలో ఓనా సిద్దయ్య ఆల్బమ్ సాంగ్ ను రిలీజ్ చేయనున్న సోను సూద్
- సినీ, రాజకీయ ప్రముఖులు తరలిరానుండడంతో విస్తృత ఏర్పాటు చేసిన ఓనా సిద్దయ్య యూనిట్

రాజేంద్రనగర్, అక్టోబర్ 29..(నగరనిజం ప్రతినిధి)రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ జిల్లా పరిషత్ హై స్కూల్ మైదానం వేదికగా ఈరోజు(శుక్రవారం) సాయంత్రం ఐదున్నర గంటలకు ప్రముఖ బాలీవుడ్ నటుడు సోను సూద్ చేతుల మీదుగా ఓనా సిద్దయ్య ఫోక్ సాంగ్ ను గ్రాండ్ గా రిలీజ్ చేయబోతున్నారు. సోను సూద్ తో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఈ వేడుకకు తరలిరానున్న నేపథ్యంలో ఓనా సిద్దయ్య యూనిట్ ఇందుకోసం విస్తృత ఏర్పాట్లు చేసింది. యూట్యూబ్ చరిత్రలో తొలిసారిగా ఓ ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్ ను 70 ఎంఎం స్క్రీన్ పై అందులోనూ డాల్బిన్ అటానిమస్ సౌండ్ సిస్టం తో ఈ సాంగ్ ను గ్రాండ్ గా లాంచింగ్ చేయబోతుండడంతో ఇప్పుడు అందరి కళ్ళు శంషాబాద్ వైపు కేంద్రీకరించబడ్డాయి. రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ కు చెందిన ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్దురెడ్డి కందకట్ల క్రియేషన్ బ్యానర్ పై హీరోగా నటిస్తూ నిర్మించిన ఓనా సిద్దయ్య ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్ నిర్మాణం పూర్తయింది. ప్రముఖ గాయకుడు రామ్ అద్నాన్ దర్శకత్వంలో సిద్దు రెడ్డి హీరోగా, కాత్యాయిని హీరోయిన్ గా తెరకెక్కిన ఈ సాంగ్ ను యూట్యూబ్ చరిత్రలోనే తొలిసారిగా 70 ఎంఎం స్క్రీన్ పై గ్రాండ్ గా రిలీజ్ చేయాలని సిద్దు రెడ్డి టీం నిర్ణయించింది. ఈ మేరకు ప్రముఖ బాలీవుడ్ నటుడు సోనూసూద్ చేతుల మీదుగా 9 నిమిషాలు గల ఈ సాంగ్ ను లాంచింగ్ చేయాలని నిర్ణయించారు. సోను సూద్ సైతం ఎందుకు అంగీకరించడంతో ఈ వేడుకను గ్రాండ్ గా నిర్వహించడానికి సిద్ధూ రెడ్డి టీం విస్తృత ఏర్పాట్లు చేసింది. తాను పుట్టిన గడ్డపై ఈ వేడుకను నిర్వహిస్తుండడంతో సిద్దు రెడ్డి ఈ వేడుకను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. కందకట్ల సిద్దు రెడ్డి వ్యాపారం, సామాజిక సేవా రంగం నుంచి వెండితెర వైపు అడుగులు వేస్తూ తొలిసారిగా స్వీయ నిర్మాణంలో తెరకెక్కించిన ఓనా సిద్దయ్య సాంగ్ ఆయన కెరీర్ కు అత్యంత కీలకం కానుంది. ఈ నేపథ్యంలో ఈ వేడుకను కానీ వినీ ఎరుగని రీతిలో నిర్వహించడానికి సిద్దు రెడ్డి ఏర్పాట్లు చేశారు. సోను సూద్ తో ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్, ప్రముఖ గాయకుడు నల్లగొండ గద్దర్ నర్సన్న, కాసర్ల శ్యామ్ సహా పలువురు సినీ రాజకీయ ప్రముఖులు ఈ వేడుకకు హాజరు కాబోతున్నారు. దాదాపు 3 వేల మంది ప్రేక్షకుల సమక్షంలో ఈ వేడుకను గ్రాండ్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. మరోవైపు శంషాబాద్ జిల్లా పరిషత్ హై స్కూల్ మైదానం వేదికగా తన స్నేహితుడు కందకట్ల సిద్దు రెడ్డి నటించి నిర్మించిన ఓనా సిద్దయ్య సాంగ్ లాంచింగ్ వేడుకకు తాను హాజరు కాబోతున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు సోనూసూద్.

హైదరాబాద్‌లో ఓబీసీ డిక్లరేషన్ సభ

- దేశవ్యాప్తంగా బీసీల న్యాయబద్ధమైన డిమాండ్ల సాధనకు సమావేశం

ఎల్బీనగర్, అక్టోబర్ 29: భాగ్‌లింగంపల్లి: దేశవ్యాప్తంగా ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ) న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన లక్ష్యంగా హైదరాబాద్‌లో ఓబీసీ డిక్లరేషన్ సభ నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాలకు చెందిన బీసీ నాయకులు హాజరుకానున్నారు. "టీఆర్ఎస్ పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత" ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ సభలో దేశవ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కులు, న్యాయబద్ధమైన డిమాండ్ల సాధనకు చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించనున్నారు. ఈ కార్యక్రమంలో "ఇబ్రహీంపట్నం నియోజకవర్గ టీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు మేడికొండ జయలక్ష్మి" పాల్గొన్నారు. అలాగే కేకేఎం ఫౌండేషన్ వ్యవస్థాపకురాలిగా ఆమె సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతున్నారు.

నేడే 70ఎంఎం స్క్రీన్ పై తలుక్కున మెరవనున్న ఓనా సిద్దయ్య

- నేడు శంషాబాద్ కు ప్రముఖ బాలీవుడ్ నటుడు సోనూసూద్ రాక
- శంషాబాద్ జెడ్పీహెచ్ఎస్ స్కూల్ మైదానంలో ఓనా సిద్దయ్య ఆల్బమ్ సాంగ్ ను రిలీజ్ చేయనున్న సోను సూద్
- సినీ, రాజకీయ ప్రముఖులు తరలిరానుండడంతో విస్తృత ఏర్పాటు చేసిన ఓనా సిద్దయ్య యూనిట్

రాజేంద్రనగర్, అక్టోబర్ 29(నగరనిజం ప్రతినిధి) రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ జిల్లా పరిషత్ హై స్కూల్ మైదానం వేదికగా ఈరోజు (శుక్రవారం) సాయంత్రం ఐదున్నర గంటలకు ప్రముఖ బాలీవుడ్ నటుడు సోను సూద్ చేతుల మీదుగా ఓనా సిద్దయ్య ఫోక్ సాంగ్ ను గ్రాండ్ గా రిలీజ్ చేయబోతున్నారు. సోను సూద్ తో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఈ వేడుకకు తరలిరానున్న నేపథ్యంలో ఓనా సిద్దయ్య యూనిట్ ఇందుకోసం విస్తృత ఏర్పాట్లు చేసింది. యూట్యూబ్ చరిత్రలో తొలిసారిగా ఓ ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్ ను 70 ఎంఎం స్క్రీన్ పై అందులోనూ డాల్బిన్ అటానిమస్ సౌండ్ సిస్టం తో ఈ సాంగ్ ను గ్రాండ్ గా లాంచింగ్ చేయబోతుండడంతో ఇప్పుడు అందరి కళ్ళు శంషాబాద్ వైపు కేంద్రీకరించబడ్డాయి. రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ కు చెందిన ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్దురెడ్డి కందకట్ల క్రియేషన్ బ్యానర్ పై హీరోగా నటిస్తూ నిర్మించిన ఓనా సిద్దయ్య ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్ నిర్మాణం పూర్తయింది. ప్రముఖ గాయకుడు రామ్ అద్నాన్ దర్శకత్వంలో సిద్దు రెడ్డి హీరోగా, కాత్యాయిని హీరోయిన్ గా తెరకెక్కిన ఈ సాంగ్ ను యూట్యూబ్ చరిత్రలోనే తొలిసారిగా 70 ఎంఎం స్క్రీన్ పై గ్రాండ్ గా రిలీజ్ చేయాలని సిద్దు రెడ్డి టీం నిర్ణయించింది. ఈ మేరకు ప్రముఖ బాలీవుడ్ నటుడు సోనూసూద్ చేతుల మీదుగా 9 నిమిషాలు గల ఈ సాంగ్ ను లాంచింగ్ చేయాలని నిర్ణయించారు. సోను సూద్ సైతం ఎందుకు అంగీకరించడంతో ఈ వేడుకను గ్రాండ్ గా నిర్వహించడానికి సిద్ధూ రెడ్డి టీం విస్తృత ఏర్పాట్లు చేసింది. తాను పుట్టిన గడ్డపై ఈ వేడుకను నిర్వహిస్తుండడంతో సిద్దు రెడ్డి ఈ వేడుకను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. కందకట్ల సిద్దు రెడ్డి వ్యాపారం, సామాజిక సేవా రంగం నుంచి వెండితెర వైపు అడుగులు వేస్తూ తొలిసారిగా స్వీయ నిర్మాణంలో తెరకెక్కించిన ఓనా సిద్దయ్య సాంగ్ ఆయన కెరీర్ కు అత్యంత కీలకం కానుంది. ఈ నేపథ్యంలో ఈ వేడుకను కానీ వినీ ఎరుగని రీతిలో నిర్వహించడానికి సిద్దు రెడ్డి ఏర్పాట్లు చేశారు. సోను సూద్ తో ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్, ప్రముఖ గాయకుడు నల్లగొండ గద్దర్ నర్సన్న, కాసర్ల శ్యామ్ సహా పలువురు సినీ రాజకీయ ప్రముఖులు ఈ వేడుకకు హాజరు కాబోతున్నారు. దాదాపు 3 వేల మంది ప్రేక్షకుల సమక్షంలో ఈ వేడుకను గ్రాండ్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. మరోవైపు శంషాబాద్ జిల్లా పరిషత్ హై స్కూల్ మైదానం వేదికగా తన స్నేహితుడు కందకట్ల సిద్దు రెడ్డి నటించి నిర్మించిన ఓనా సిద్దయ్య సాంగ్ లాంచింగ్ వేడుకకు తాను హాజరు కాబోతున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు సోనూసూద్.

రూ 77.50 లక్షలు తీసుకొని పొజిషన్ ఇచ్చి ఫ్లాట్ రిజిస్ట్రేషన్ చేయని వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు

మరో ఇద్దరి దగ్గర అడ్వాన్స్ తీసుకొని టోకరా ఇస్తున్న తల్లి కొడుకులు లబోదిబోమంటున్న బాధితులు

రంగారెడ్డి జిల్లా,అక్టోబర్ 29(ఎన్.ఎన్ డిజిటిల్):భారీ మొత్తంలో డబ్బులు తీసుకొని ఫ్లాట్ అమ్మిన తర్వాత ఫ్లాట్ పొజిషన్ మాకు ఇచ్చి గత రెండు సంవత్సరాల నుండి మాకు రిజిస్ట్రేషన్ చేయక మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తూ అదే ఫ్లాట్ ను మరో ఇద్దరికి అమ్మ చూపిన ఉదంతం మహేశ్వరం మండలం మహంకాళిలో జరిగిందని బాధితుడు బాకీ శ్రీకాంత్ అన్నారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహంకాళి గ్రామానికి చెందిన బాకీ బాలకృష్ణ అతని తల్లి బాకీ లలిత తన వద్ద 77 లక్షల 50 వేలు తీసుకొని 242 గజాల స్థలంతో పాటు 12

పిల్లర్లతో నిర్మించిన ప్లాటును తనకు అమ్మేరని కానీ ఇంతవరకు తనకు రిజిస్ట్రేషన్ చేయక నన్ను ఇబందులు పెడుతున్నారని ఆయన విలేకరులతో వాపోయారు. ఇదే అంశం మీద పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎఫ్ఐ ఆర్ నెంబర్ 573/2026 గా నమోదు చేశారన్నారు. అందుకు బి.ఎన్.ఎస్ 318,316,351మరియు 175 సెక్షన్ గా కేసు నమోదు చేశారన్నారు. బాకీ లలిత బాలకృష్ణ లపై కేసు నమోదైనట్లు కూడా శ్రీకాంత్ వెల్లడించారు.అమాయకులైన ప్రజల దగ్గర నుండి మాయమాటలు చెప్పి ఇలాంటి మోసాలకు పాల్పడుతున్న తల్లి కొడుకుల పై చట్టప్రకారం చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని శ్రీకాంత్ పోలీసులతో ప్రాదేయపడ్డట్టు ఆయన తెలిపారు.